ప్రజాశక్తి

ఆదివారం 6 ఆగస్టు 2023 8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా



గుడివాడ వికెఆర్ వివిఎన్‌బి కళాశాల ఆవరణలో యాత్రకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

మహిళలపై నేరాల నియంత్రణలో

పాలకులు విఫలం

- ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి, ఉపాధ్యక్షులు పూర్ణ
- కృష్ణాజిల్లాలోకి 'హంసపై మహిళల పోరు యాత్ర' ప్రవేశం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, గుడివాడ, గన్నవరం : దేశంలో మహిళలపై జరుగతున్న హింసను అరికట్టడంతో పాలకులు విఫలమవుతున్నారని ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి ఆందోళన వ్యక్తం చేశారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన జూలై 28న విశాఖ జిల్లా నుండి ప్రారంభమైన 'హంసపై మహిళల పోరు యాత్ర' శనివారం కృష్ణాజిల్లాలోకి ప్రవేశించింది. అనంతరం హనుమాన్ జంక్షన్, ఆరుగొలను, గుడివాడ మీదుగా రాత్రికి మచిలీపట్నం చేరుకుంది. ఆయా ప్రాంతాల్లో యాత్రకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా బాపులపాడు ఎంజి నగర్ వద్ద, గుడివాడ వికెఆర్ వివిఎన్‌బి కళాశాల ఆవరణలో, మచిలీపట్నం రామానాయుడుపేట సాంఘీక సంక్షేమశాఖ విద్యార్థునుల వసతి గృహం వద్ద సభలు జరిగాయి. ఆయా ప్రాంతాల్లో ఐద్వా జిల్లా అధ్యక్షులు వి.జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సభల్లో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.పూర్ణ మాట్లాడుతూ మతోన్మాద బిజెపి ప్రభుత్వ విధానాలే మణిపూర్‌లో హింసకు ల

(మిగతా 6లో)

ప్రశ్నార్థకంగా పాలిటెక్నిక్ ప్రవేశాలు

- మేలో పాలిసెట్ నిర్వహణ, ఫలితాలు వెల్లడి
- సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కూడా పూర్తి
- ఇంకా ప్రారంభం కాని కౌన్సిలింగ్ ప్రక్రియ
- అగమ్యగోచరంగా విద్యార్థుల భవితవ్యం
- అడ్మిషన్లు, సీట్ల కేటాయింపులపై కోర్టుకు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

పాలిటెక్నిక్ కళాశాలల్లో అడ్మిషన్లు ప్రశ్నార్థకంగా మారాయి. 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలైనా నేటికీ కొలిక్కి రాకపోవడంతో విద్యార్థుల భవితవ్యం అగమ్యగోచరంగా మారింది. పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం కోర్సులో చేరే విద్యార్థులకు ప్రతి ఏటా రాష్ట్రవ్యాప్తంగా పాలిసెట్ నిర్వహిస్తారు. అనంతరం కౌన్సెలింగ్ నిర్వహించి తరగతులు ప్రారంభిస్తారు. అదే మాదిరిగా ఈ ఏడాది కూడా ఈ సంవత్సరానికి మే 8న పాలిసెట్ నిర్వహించారు. అదే నెల 21న ఫలితాలు విడుదల చేశారు. అనంతరం జూన్ రెండో వారానికల్లా కౌన్సెలింగ్ పూర్తి చేసి అదే నెల చివరి వారం నుంచి తరగతులు ప్రారంభించాలని అధికారులు భావించారు. దీనిలో భాగంగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కూడా దాదాపు పూర్తి చేశారు. ప్రభుత్వం తొలుత ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లు జరగాలని ఆదేశాలివ్వడంతో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. సీట్ల కేటాయింపు వద్ద పేచీ రావడం, జూన్ నెలాఖరు వరకు ప్రైవేటు కళశాలలకు ఎటిసిటిసి వారు కొత్త బ్రాంచిలకు అనుమతులిస్తూనే ఉండటం, మైనారిటీ కళాశాలల యాజమాన్యాల అంశం వంటి కారణాలతో కౌన్సెలింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. అడ్మిషన్లలో 70 శాతం సీట్లు మేనేజమెంట్ కోటా కింద, మిగిలిన 30 శాతం కన్వీనర్ కోటా కింద ప్రవేశాలు కల్పించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. దీనికి ప్రభుత్వం త్వరలో గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నట్లు తెలిసింది. ఎన్టీఆర్ జిల్లాలో 15 పాలిటెక్నిక్ కళశాలలున్నాయి. వీటిలో విజయవాడ, నందిగామల్లో రెండు మాత్రమే ప్రభుత్వ పాలిటెక్నిక్




కళాశాలలు కాగా, మిగిలిన 13 కళాశాలలు ప్రైవేటువే. అన్ని కళశాలల్లో కలిపి మొత్తం 4700 వరకు సీట్లు ఉన్నాయి. గతేడాది అయితే 4794 వరకు భర్తీ చేశారు. ప్రైవేటు కళశాలలు విషయం ఇంకా తేల్చకపోడంతో ఈఏడాది మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. కొత్త బ్రాంచీలు తెచ్చుకోవడం వంటి కారణాల వల్ల ఈ సంఖ్య కాస్తా అటు ఇటుగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళశాలలో ఆటోమొబైల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్, మెకానికల్, మెటలర్జీ తదితర ఆరు కోర్సులు అందిస్తున్నారు. నందిగామలో ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ కోర్సులున్నాయి. తక్కిన అన్ని కళశాలల్లోను దాదాపుగా ఇవే కోర్సులున్నాయి. విజయవాడ కళాశాలలో 592, నందిగామలో దాదాపు 880 చొప్పున మొదటి సంవత్సరం సీట్లు ఉన్నాయి.

బందరుకోటలో తీవ్ర విషాద ఛాయలు

బెంగుళూరు నుండి ప్రత్యేక వాహనంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కుటుంబ సభ్యుల మృతదేహాలు స్వగ్రామానికి తరలింపు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : బెంగుళూరులో అనుమానాస్పద స్థితిలో మరణించిన నలుగురు కుటుంబ సభ్యుల మృతదేహాలను శనివారం మచిలీపట్నం మండలం బందరుకోట గ్రామానికి తీసుకువచ్చారు. అక్కడే పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం వారి మతదేహాలను కుటుంబ సభ్యులు బెంగుళూరు నుండి ప్రత్యేక వాహనంలో వారి స్వగ్రామమైన బందరుకోటకు తరలించారు. ఒక్కసారిగా నలుగురినీ విగత జీవులుగా చూసిన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీంతో బందరు కోట గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. బందరుకోటకు చెందిన గుండు వీరాంజనేయ వినయ్ (కన్నా) (33)కు మోపిదేవి మండలం మెరకపల్లి గ్రామానికి చెందిన హైమావతి (29)తో 2018లో వివాహమైంది. వీరికి మోక్ష (2), మేఘన (8 నెలలు) ఉన్నారు. వినయ్ మూడు నెలలుగా భార్య



మృతులు గుండు వీరాంజనేయ వినయ్ (కన్నా, హైమావతి (పాతచిత్రం)

హైమావతి, ఇద్దరు చిన్నారులతో కలిసి బెంగుళూరులోని సింగనహళ్లిలోని ఓ అపార్టుమెంటులో అద్దెకు నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా ఉద్యోగం చేస్తున్నాడు. అయితే రెండు రోజులపాటు మెసేజ్‌లు పెట్టినా, ఫోన్లు చేసినా ఎలాంటి స్పందన రాకపోవటంతో అనుమానం వచ్చిన హైమావతి తల్లిదండ్రులు బెంగుళూరు వెళ్లారు. ంట్లో విగతజీవులుగా పడివున్న నలుగురిని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. అపార్ట్‌మెంట్ పరిధిలోని కాడుగోడి పోలీసుస్టేషనుకు సమాచారం అందించారు. భార్యాభర్తలు చిన్నారులతో కలిసి బలవన్మరణానికి పాల్పడ్డారా లేక చిన్నారులను చంపి ఆ తరువాత భార్య భర్తలు ఆత్మహత్య చేసుకున్నారా, భార్యాభర్తల మధ్య ఉన్న మనస్పర్థల కారణంగా భార్యను, పిల్లలను చంపి భర్త ఆత్మహత్య చేసుకున్నాడా అనే విషయం తేలాల్సి ఉంది. అయితే భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఉన్నాయని బంధువులు చెబుతున్నారు. బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన చిన్నారులు (పాతచిత్రం)

7న మున్సిపల్ కార్మికుల నిరసనలను

విజయవంతం చేయండి

యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఈనెల 7వ తేదీన జరిగే పనుల బంద్, ధర్నా చౌక్‌లో ధర్నా, కలెక్టరేట్‌కు ర్యాలీని, సామూహిక రాయబారాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ పిలుపునిచ్చారు. అమరావతి బాలోత్సవ భవన్లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జరుగనున్న ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. 010 పద్దు కింద కార్మికులకు వేతనాలు ఇవ్వాలని, ప్రతి ఆదివారం పూర్తి సెలవు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రతి కార్మికుడిపై రూ.25 లక్షల బీమా ప్రీమియం పాలసీ చెల్లించాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులకు ఇచ్చే హెల్త్ అలవెన్స్‌ను రూ.6 వేలు జీవితంలో కలిపి రూ.21 వేలు ఇవ్వాలని, వాటర్ డ్రైనేజీ వెహికల్ డిపో పార్కు మార్ఫింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ మిస్ రిస్క్ అలవెన్స్ కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చడంతో ప్రభుత్వ ఉద్యోగుల పేరుతో వారికి సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయన్నారు. ప్రతి శానిటరీ డివిజన్ కార్యాలయాల్లో మరుగుదొడ్లు నిర్మించాలని, వెహికల్ డిపోలో వీటి సంఖ్యను పెంచాలని కోరారు. విధుల్లో మరణించిన కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 7న ఆందోళనలకు సిద్ధమైనట్లు తెలిపారు. మీడియా సమావేశంలో యూనియన్ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.జ్యోతిబసు, ఎం.డేవిడ్, నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.ప్రవీణ్, ఉపాధ్యక్షురాలు టి.తిరుపతమ్మ, విజయలక్ష్మి, గార్లపాటి లక్ష్మి, కష్ణవేణి, సేలం దాసు, ఎల్ వెంకటేష్, గార్లపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న దోనేపూడి కాశీనాథ్

చిరుదాన్యాల ప్రాముఖ్యతపై శిక్షణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గరికపాడు డాక్టర్ కె.ఎల్.రావు కషి విజ్ఞాన కేంద్రంలో శనివారం చిరుధాన్యాల ప్రాముఖ్యత శిక్షణ కార్య క్రమం నిర్వహిం చారు. ఈ కార్య క్రమానికి సమస్త సమన్వయ కర్త డాక్టర్ ఎస్ కష్ణం రాజు అధ్యక్షతన చిరు ధాన్యాల వాడకం వలన మనిషి ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని, మధుమేహం, కాల్షియం లోపం వంటి వ్యాధుల వ్యాధులను దరిచేరనీయవని వివరించారు. చిరుధాన్యాల వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులు వాడవలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు. అదే విధంగా గహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్.ఆర్.ప్రభావతి మాట్లాడుతూ వివిధ ఉత్పత్తుల తయారీ, వాటిలోని పోషక విలువల గురించి తెలిపారు.


శిక్షణా కార్యక్రమంలో కెఎల్.రావు, తదితరులు

స్టేట్ బ్యాంకుకు తిరుపతమ్మ ఆభరణాలు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానమునకు సంబంధించిన నిరుపయోగంలో వున్న బంగారు ఆభరణములను బంగారం మానిటైజేషన్ స్కీం కింద విజయవాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పెట్టుబడులు పెట్టేందుకు శనివారం 7 కేజీల, 700 గ్రాముల బంగారు ఆభరణములను రాజమండ్రి ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎం.వి.సురేష్ బాబు, బంగారు ఆభరణాల తనిఖీ అధికారి దుర్గ భవాని ధర్మకర్తల మండలి చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి, డిప్యూటి కలెక్టర్ కె.రమేష్ నాయుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్, విజయవాడ వారికి అందజేశారు.

పరిశుభ్రతతోనే వ్యాధుల నియంత్రణ

ప్రజాశక్తి - తిరువూరు : వ్యక్తిగత శుభ్రత పాటించడంతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటే వివిధ రకాల సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయని జెవివి మండల ప్రధాన కార్యదర్శి డి.సుదర్శన్ తెలిపారు. మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక శనివారం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులపై జెవివి ముద్రించిన కరపత్రాలను పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎం.జి.ఆదిలక్ష్మీ విద్యార్థుల కు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి ఎం.ప్రదీప్, ఉపాధ్యాయులు సాయిరాం, రాజేంద్రప్రసాద్, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, రామారావు, రాము పాల్గొన్నారు.

గుండెపోటు సమయంలో జాగ్రత్తలపై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : విజయవాడ అస్టర్ రమేష్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు జి.దినేష్ కుమార్ తిరువూరు నాగార్జున జూనియర్ కళాశాలలో గుండె సంబంధిత, గుండెపోటు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. గుండెపోటు వచ్చినప్పుడు తక్షణమే గుండెపై రెండు చేతులు పెట్టి గట్టిగా వత్తడం ద్వారా శరీరంలోనే రక్తనాళాలు ప్రతిస్పందించి వెంటనే గుండె కొట్టుకోవడం జరుగుతుందన్నారు. తద్వారా మనిషి ప్రాణాలు కాపాడవచ్చుని, ప్రాణహాని ఉండదని ప్రయోగాల ద్వారా అయన చూపించారు.

దివ్యాంగురాలు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - భవానీపురం : దివ్యాంగురాలు ఇరువూరి ప్రశాంతి కుమారి అనుమానా స్పద స్థితిలో మృతిచెందిన సంఘటనపై భవానీ పురం పోలీస్‌స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇరువూరి వెంకట నరసమ్మ ఊర్మిళా సుబ్బారావు నగర్, భవానీపురంలో నివాసం వుంటుంది. ఈమెకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు వావాహమై భవానీపురం హెచ్.బి. కాలనీలో వేరుగా ఉంటాడు. కుమార్తె ఇరువూరి ప్రశాంతి కుమారి (38)తో తల్లితో కలిసి ఉంటోంది. శనివారం ఉదయం తలుపులు వేసుకుని చీరతో ఫ్యాన్‌కు ప్రశాంతి కుమారి ఉరేసుకుని వుంది. సమాచారం అందుకున్న భవానీపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ ప్రశాంతి కుమారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు.


ప్రశాంతి కుమారి వద్ద రోధిస్తున్న తల్లి

శాంతి కోసం ర్యాలీలు...

నందిగామ : దేశవ్యాప్తంగా మత ఘర్షణలు ప్రోత్సహిస్తున్న బిజెపి ప్రభుత్వాలను ప్రజలు గద్దె దించాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వి.కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం నందిగామ సుందరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో డివి కృష్ణ మాట్లాడారు. మణిపూర్, హర్యానా రాష్ట్రాల్లో జరుగుతున్న మత ఘర్షణలు దేశవ్యాప్తంగా విస్తరించడానికి బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని పేర్కొన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించిన దోషులను కఠినంగా శిక్షించడంలో బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయన్నారు. బిజెపి ప్రభుత్వం మెతక వైఖరి వల్ల మణిపూర్ రాష్ట్రంలో మారణకాండ సాగిందని, హర్యానా రాష్ట్రంలో కూడా ముస్లిం -హిందూ మతాల మధ్య జరుగుతున్న ఘర్షణలను బిజెపి ప్రభుత్వం ప్రోత్సహిస్తూ మారణకాండకు పాల్పడు తుందని, ఈ మత ఘర్షణలు దేశవ్యాప్తంగా విస్తరించడానికి బిజెపి పాలకులు పెంచి పోషిస్తున్నారని పేర్కొన్నారు. సిపిఎం నందిగామ మండల కార్యదర్శి కట్టారపు గోపాల్ ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోపి నాయక్,పాల్గొన్నారు.



నందిగామలో మాట్లాడుతున్న డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ చర్చిస్ ఆధ్వర్యంలో క్రైస్తవులు నగరంలో భారీ కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న కృష్ణా, గోదావరి అధ్యక్ష ఖండం సియస్ఐ బిషప్ జార్జి కోర్నెలియస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూరప్ దేశాల పర్యటనలో ఉన్న విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి రాజారావు సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో మరనాత విశ్వ సమాజం చైర్మన్ రెవరెంట్ ఆలూరి విశ్వప్రసాద్, డాక్టర్ టి.రవికుమార్, సాల్వేషన్ ఆర్మీ మేజర్ రెవరెంట్ తూమాటి పాల్ తదితరులు ప్రసంగించారు. వికార్ జనరల్ ఫాదర్ యం.గాబ్రియేల్, సిఎస్ఐ పాస్టర్ నరై.కరుణానిధి, ఫాదర్ కొలకాని మరియన్న, ఫాదర్ తోట సునీల్ రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ చర్చిస్ ఆధ్వర్యంలో ర్యాలీ

జగ్గయ్యపేట : మణిపూర్‌లో నలుగురు మహిళలపై జరిగిన దారుణ సంఘటనలకు నిరసనగా శనివారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో సేవ్ మణిపూర్, సేవ్ ఇండియా పేరుతో పట్టణంలోని జెఆర్‌సి, వాగ్దేవి, లక్ష్య కళాశాలలతో పాటు విజ్ఞాన్, లిటిల్ ఏంజెల్, చైతన్య, తపోవన్ తదితర పాఠశాలల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి పట్టణ పురవీధుల్లో బ్యానర్లు, ప్లై కార్డులు చేతబూని విద్యార్థులు, మహిళలు మణిపూర్‌లో జరిగిన సంఘటనకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకులు సోమోజు నాగమణి మాట్లాడుతూ ప్రధానమంత్రి నన్ను గెలిపించండి ఈ దేశాన్ని కాపాడుతాం, మహిళలకు రక్షణ కల్పిస్తాం, భేటీ బచావో బేటి పడావో అంటూ ఉదరగొట్టారు తప్ప దేశంలో మహిళలకు రక్షణ కల్పించిన దాఖలాలు లేవన్నారు. మణిపూర్ సంఘటనకు నిరసనగా ఈనెల 8వ తేదీ విజయవాడకు ఆల్ ఇండియా కార్యదర్శి బృందాకారత్ రానున్నారని, ఈ కార్యక్రమానికి మహిళలు, విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు భరత్ ప్రత్యూష ప్రదీప్ వంశి ఐద్వా నాయకులు దంతాల రాజేశ్వరి, సరస్వతి, నాగరాణి, నాగలక్ష్మి, భూషమ్మ, వినీల, విజయ, ప్రజాసంఘాల నాయకులు కష్ణ కోటా, దంతాల వెంకటేశ్వర్లు, దాసరి నాగేశ్వరరావు, రాంప్రసాద్, గౌస్ మియా, ఎస్ రామనాథం, కే వెంకటేశ్వరరావు, బాలు, కళాశాల ప్రతినిధులు దుర్గాప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో విద్యార్థులతో ర్యాలీ...

అజిత్‌సింగ్‌నగర్ : విజయవాడ రూరల్ పరిధిలోగల గొల్లపూడి గ్రామంలో మణిపూర్‌లోని మారణకాండను ఖండిస్తూ కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించే కార్యక్రమం జరిగింది. ఈ ర్యాలీలో ప్రజాసంఘాల నాయకులు తాళ్లూరి నరసింహారావు, గురిందగుంట సుబ్బారావు, న్యాయవాది ఆవుల వెంకటరావు, ఆర్‌సిఎం చర్చి ఫాదర్ జాన్ రాజు, ఫాదర్ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో పెద్ద ఎత్తున మహిళలు కూడా పాల్గొన్నారు.



గొల్లపూడిలో కొవ్వొత్తుల ప్రదర్శన

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో 9న మహాధర్నా



మైలవరంలో


తిరువూరులో...

ప్రజాశక్తి - మైలవరం, తిరువూరు : దేశవ్యాప్తంగా కార్మిక, ఉద్యోగ సంఘాలు తలపెట్టిన మహాధర్నాలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మైలవరం పంచాయితీ సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ మాట్లాడుతూ ఆగస్టు 9వ తేదీన క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో మోడీని గద్దె దింపి దేశాన్ని కాపాడు కోవడానికి మహాధర్నాకు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, అందులో భాగంగా విజయవాడ అలంకార్ సెంటర్‌లో మహాధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. కేంద్రంలో మోడీ 9 సంవత్సరాల పరిపాలనలో కార్మిక కోరికలు ఏవి పరిష్కారం కాలేదని కనీస వేతనం 26 వేలుకు పెంచాలని అనేకసార్లు ఆందోళన చేసిన మోడీ ప్రభుత్వం పెడ చెవిన పెట్టిందన్నారు. 900 రోజులుగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఒకపక్క ఆందోళన చేస్తున్న నిస్సిగ్గుగా ప్రైవేటీకరిస్తానంటూ ప్రకటన చేయటం దుర్మార్గమైన చర్యన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కాపా దేవేంద్రనాథ్, అంగన్వాడి వర్కర్స్, పంచాయతీ వర్కర్స్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. తిరువూరు సుందరయ్య విజ్ఞానకేంద్రంలో శనివారం సిఐటియు, ఎఐటియుసి, రైతు, కార్మిక సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. నాయకులు ఎస్.వి.భద్రం, కొత్తపల్లి సుందరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వరావు, ఎ.రవి, బి.రమేష్ ఎఐటియుసి నాయకులు ఎం.ముత్తయ్య, రైతు సంఘం నాయకులు ఎస్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గుండెపోటుతో హోంగార్డు కత్తి వెంకట్ మృతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం లోని నేతాజీ నగర్ లో నివసిస్తున్న చందర్ల పాడు పోలీస్ స్టేషన్ హోంగార్డు కత్తి వెంకట్(52) శని వారం మధ్యా హ్నం గుండె పోటుతో మృతి చెందారు. వెంకట్ కు భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. హోంగార్డు వెంకట్ పలు పోలీస్ స్టేషన్‌లో సుదీర్ఘకాలంగా హెూంగార్డుగా ప్రజలకు సేవలు అందించారు. శనివారం మధ్యాహ్నం సమయంలో వెంకట్ కు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన నందిగామ ప్రభుత్వాసుత్రికి తరలించారు. అప్పటికే వెంకట మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శాసన మండల సభ్యులు మొండితోక అరుణ్‌కుమార్, నందిగామ ఏసీపీ జనార్ధన్ నాయుడు రూరల్ సీఐ నాగేంద్ర నందిగామ సిఐ హనీష్, చందర్లపాడు ఎస్ఐ రామకష్ణ, నందిగామ ఎఎంసి చైర్మన్ మహమ్మద్ మస్తాన్ పలువురు వైసీపీ నాయ కులు వెంకట భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హోం గార్డు వెంకట్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.


హెూంగార్డు కత్తి వెంకట్ (ఫైల్)

పేటలో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంతో ప్రతి గడపకు ప్రజాప్రతినిధులు వెళ్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రతి గడపలో ఉన్న ప్రజలను ఆత్మీయ పలకరింపు చేస్తున్నారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. శుక్రవారం రాత్రి జగ్గయ్యపేట పట్టణం 1వ సచివాలయం, కాకాని నగర్ శనివారం 2వ వార్డ్ డాంగే నగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమం, అభివద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక చంద్రబాబు అండ్ కో దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, వార్డు కౌన్సిలర్ కాలగాని రాము, వార్డు ముఖ్య నాయకులు వార్డు సచివాలయం కన్వీనర్ గహసారథులు వార్డు ముఖ్య నాయకులు పట్టణ ముఖ్య నాయకులు సచివాలయం సిబ్బంది వార్డు వాలంటీర్స్ పాల్గొన్నారు.

ఓట్ల సవరణలను పరిశీలించిన ఎన్నికల ప్రత్యేకాధికారి

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ ప్రత్యేక ఎన్నికల అధికారి మరియు డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రుక్మంగధడయ్య శనివారం కొండపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ అంశాల్ని తనిఖీ చేశారు. ఓటర్ల తొలగింపు పై వాటర్ లను అడిగి తెలుసుకున్నారు అలానే మున్సిపాలిటీ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ కమిషనర్ సి హెచ్ వెంకటేశ్వర్లు ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

పోలీస్‌స్టేషన్ తనిఖీ

ప్రజాశక్తి - వీరులపాడు : వీరులపాడు గ్రామంలో పోలీస్ స్టేషన్లో సిఐ తనిఖీ నిర్వహించారు. పోలీస్ సిబ్బంది పనితీరు మండలంలో వివిధ గ్రామా ల నుంచి పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సిఐ వెంట ఎస్ఐ మహాలక్ష్మిడు ఉన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
ఆదివారం 6 ఆగస్టు 2023

వేలాడుతున్న విద్యుత్ తీగలు

● పొంచి ఉన్న ముప్పు

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : ప్రస్తుతం వర్షాకాలం కావడంతో నగరంలోని రద్దీగా ఉండే ప్రాంతాలు, వీధులు, రోడ్లపై విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న ప్రత్యక్ష విద్యుత్ తీగలు నివాసితులకు తీవ్రమైన ముప్పును సూచిస్తున్నాయి. సంబంధిత అధికారులు మాత్రం గాఢనిద్రలో మునిగి విషాదం కోసం ఎదురు చూస్తున్నారన్న విమర్శలు బహిరంగంగానే వినిపిస్తు న్నాయి. నగరంలో వివిధ ప్రాంతాలలో చాలావరకు వీధిలైట్ల జంక్షన్ బాక్స్‌ల మూతలు కనిపించడం లేదు. వీటిని ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటివరకు మరమ్మతులు చేయలేదని తెలుస్తుంది. చాలా చోట్ల మూతలు తెరిచి ఉండటం, లైవ్ వైర్లు తెగి, ఇన్సులేషన్ లేకుండా ప్రమాదానికి అవకాశాలు కల్పించే విధంగా అవాంఛనీయ సంఘటనలకు బహిరంగ ఆహ్వానం పలుకుతున్నాయని స్థానికులు అంటున్నారు.అదే విధంగా స్థానిక వానపావుల రత్తయ్య రోడ్, ఉదయపు నడక మిత్రమండలి బిల్డింగ్ గాంధీ పార్క్ సమీపంలోని 6/80 నంబరు కరెంట్ స్తంభం చుట్టూ వైరులు వెలాడుతూ దర్శన మిస్తున్నాయి. కరెంటు స్తంభం ఒక పక్కకు వరిగిపోయి ప్రమాదం పొంచి ఉంది. విద్యుత్ శాఖ అధికారులు, ఎలక్ట్రికల్ లైన్మెన్ పట్టించు కోకపోవడంపై ఆ ప్రాంత వాసులు మండి పడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు ముందు జాగ్రత్తగా చర్యలుగా వేలాడుతున్న వైర్ల చుట్టలు తొలగించాలని, వీధిలైట్ల జంక్షన్ బాక్స్‌ల మూతలు, తెగిన వైరులకు ఇన్సులేషన్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.





నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్

అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ : నగరంలోని స్వరాజ్ మైదానంలో నిర్మాణం జరుగుతున్న నిర్మాణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహ స్మృతి వనము పనులను శనివారం నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్ సంబంధిత అధికారులతో కలిసి పర్యవేక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే 95 శాతం పనులు పూర్తి చేశామని, పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. సుమారు రూ.400 కోట్లతో నిర్మించే అతిపెద్ద విగ్రహ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని 500 మందికి పైగా కూలీలు పనిచేస్తున్నారన్నారు. 518 మెట్రిక్ టన్నులు స్టీలు, బ్రాంజ్ను నిర్మాణంలో వాడుతున్నామన్నారు.రాష్ట్రం నుండే కాకుండా దేశ వ్యాప్తంగా లక్షాధిమంది పర్యాటకలు స్మృతి వనం చూసేందుకు వస్తారని వారికి అవసరమైన వసతులు కల్పిస్తున్నామన్నారు. అంబేద్కర్ జీవితంలోని ప్రతి సంఘటనలను ప్రదర్శించే విధంగా ఆధునిక ఏసి థియేటర్, మ్యూజియం, లైబ్రరీలను విగ్రహం చుట్టూ నీటి కొలనులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కెపిసి ప్రాజెక్టు డైరెక్టర్ పి. వాసుదేవర రావు. కె. కష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు ఘటనపై టిడిపి నిరసన

ప్రజాశక్తి-పెడన : పుంగనూరులో చంద్రబాబు నాయుడు మీద వైసిపి మూకల దాడి హేయమైన చర్య అని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. శనివారం స్థానిక బస్ స్టాండ్ వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో వేణుగోపాలరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు లభిస్తున్న ఆదరణను ఓర్వలేని వైసిపి నాయకులు దాడులకు దిగడం సిగ్గుమాలిన పనిగా అభివర్ణించారు. మాజీ వైస్ చైర్మన్ హన్ను పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్ పార్టీ నాయకులు బెజవాడ నాగరాజు, సేనాపతి అజయ్ పరసా జితేంద్ర హామీదుల్ల (గుజ్రాల్) పాల్గొన్నారు **ప్రజాశక్తి-గుడివాడ :** మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడుపై జరిగిన రాళ్ళ దాడికి నిరసనగా స్థానిక నెహ్రుచౌక్ సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ, రూరల్ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీలు మాట్లాడుతూ జెడ్ ప్లస్ సెక్యూరిటీ కలిగిన చంద్రబాబు పర్యటననే అడ్డుకుని దాడి చేశారంటే, ఈ రాష్ట్రంలో సామాన్యులు పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. తక్షణమే దాడికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నియోజవర్గ అధ్యక్షులు గోవాడ శివా, టిడిపి నాయకలు పొట్లూరి కృష్ణారావు, షేక్ జానీషరీఫ్, మజ్జాడ నాగరాజు, ఐనంపూడి సురేష్, రామదేణు వేణు, షేక్ సర్కార్, తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ :** పుంగనూరులో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్ పై వైసీపీ వారి రాళ్లదాడిని ఖండిస్తూ శనివారం అవనిగడ్డ రాజీవ్ సెంటర్లో టిడిపి నాయకులు నిరసన తెలియజేశారు. చంద్రబాబుకు వైసిపి ద్వారా ఏదైనా జరిగితే రాష్ట్రం అగ్నిగుండమే అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మాచవరపు ఆదినారాయణ, ఘంటసాల రాజమోహన్రావు, మండలి రామ్మోహన్రావు, బచ్చు రఘునాథ్, షేక్ బాబావాలి, దాసినేని శ్రీనివాసరావు, బర్మా శ్రీనివాసరావు పాల్గొన్నారు



గుడివాడలో ఆందోళన నిర్వహిస్తున్న టిడిపి నాయకులు



అవనిగడ్డలో ఆందోళన నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ



ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం అరేసేపల్లి గ్రామ సచివాలయం పరిది లోని చిట్టిపాలేంలో శనివారం అంగన్వాడి కేంద్రాల్లో వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను వైయస్సార్ సీపి ఇంచార్జీ చండిక అజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలింతలు ,గర్భిణీలకు వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం గురించి వివరించి, పౌష్టిక ఆహారం, ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సుకుమార్, అంగన్వాడీ యామిని ,మహిళ పోలీస్ దేవి, ఎఎన్ఎమ్ అంజనపాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెడన :** పెడన మున్సిపాలిటీ పరిధిలో గల 7వ వార్డువీరభద్రపురం లోని కర్నధ్భవ కళ్యాణ మండపంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు మరియు వైఎస్సార్ సంపూర్ణ పోషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ సముద్రవేణి, మున్సిపల్ కమిషనర్ బిమహేంద్ర ఐసిడిఎస్ సూపర్వైజర్లు ప్రసన్న, శ్రావణి కుమారి , ఎసిడిపిఒ సుధారాణి , కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ గుడివాడ ప్రాజెక్ట్ పరిధిలోని కవుతరం సెక్టర్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇ.వాణి మాట్లాడుతూ శిశువు పుట్టిన వెంటనే ముర్రి పాలు పట్టించడం వల్ల శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవచ్చని అన్నారు. అలాగే గర్భవతులకు బాలింతలకు టేక్ హెూమ్ రేషన్ పంపిణీ ద్వారా అనేక పోషక ఆహారం పదార్థాలు అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌరహారాన్ని గర్భవతులు, బాలింతలు వినియోగించుకొని పౌష్టికాభివద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఈడే లక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు , టీ నాగమణి, కుమారి, రజిని, చాముండేశ్వరి, మంగాయమ్మ, కె నాగమణి, శశి, గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మొవ్వ :** గర్భిణీలు, బాలింతలు బలహీనతతో, రక్తహీనతతో ఉండరాదనే తపనతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంపూర్ణ పోషణ ద్వారా అందజేస్తున్న బలవర్ధకమైన ఆహారంతో ఆరోగ్యవంతులుగా మెలగాలని మొవ్వ మండల పరిషత్ అధ్యక్షురాలు కొండేటి ఇందిర పిలుపునిచ్చారు. భట్ల పెనుమర్రుగ్రామంలోని 1,2,3,4 అంగన్వాడీ కేంద్రాలలో గల గర్భిణీలకు, బాలింతలకు నిర్వహించిన టేక్ హెూమ్ రేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామాలలో గల అంగన్వాడీ కేంద్రాలకు వారు రాలేరనే ఉద్దేశంతో ఇంటింటికి టేక్ హెూమ్ రేషన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని పేర్కొంటూ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఈ కార్యక్రమానికి చిత్తశుద్ధితో నిర్వహించి ముఖ్యమంత్రి లక్ష్యానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ నాలుగు కేంద్రాల కార్యకర్తలు, గర్భిణీలు పాల్గొన్నారు.

మహిళలను వేధిస్తున్న వ్యక్తికి దేహశుద్ధి

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : స్థానిక గుప్తాసెంటర్లో శనివారం మహిళల్ని వేదిస్తున్న ఈడేపల్లికి చెందిన దుర్గాప్రసాద్ అనే యువకుడికి స్థానికులు దేహశుద్ధి చేశారు. తల్లితండ్రులు ఎవరూ లేకపోవడంతో తాగుడుకు బానిసై గుప్తాసెంటర్లోని సత్రంలో కాలం గడుపుతూ, అటుగా వెళ్తున్న మహిళలను వేదిస్తున్నట్లు ఆ ప్రాంతవాసులు చెబుతున్నారు. దేహశుద్ధి చేసిన అనంతరం స్థానికులు దుర్గాప్రసాదును మచిలీపట్నం పోలీసులకు అప్పగించారు. అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు.

పెన్షనర్ల ఆర్థిక చేయూత



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం ఎస్ఎన్ గొల్లపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో అంకం.రేణుక, కనపర్తి మాణిక్యాలరావు వీరిరువురు పింఛన్లు పొందుతూ గత నెలలో అనారోగ్య కారణంగా మృతిచెందారు. గ్రామంలో ఉన్న తోటి పెన్షన్ దారులు తలో 100 రూపాయలు వేసుకుని ఒక్కొక్క కుటుంబానికి రూ.30,450 చొప్పున మొత్తం రూ.60,900 లను వారి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మట్టా మోహన్ నాంచారయ్య, సచివాలయ కన్వీనర్లు చోరగుడి. రామచంద్రరావు, గణేశన వెంకటేశ్వరరావు, గహసారదులు మట్టా ఆంజనేయులు, బొర్రా సీతారామయ్య , బొల్లా చక్రవర్తి, పాల్గొన్నారు.

మానవత జిల్లా కార్యవర్గ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-గుడివాడ : సేవాకు మారుపేరుగా నిలిచిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా 50వేల మంది సభ్యులతో పలు సేవా కార్యక్రమలు నిర్వహిస్తుందని మాన వత వ్యవస్థాప అధ్యక్షుడు ఎన్.రామచంద్రరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎన్‌జీవో హూంలో మానవత జిల్లా కార్యవర్గ ప్రమాణస్వీకర కార్యక్రమాన్ని జిల్లా కన్వీనర్ ఎం.కోటేశ్వరరావు అధ్యక్షత నిర్వహించారు. నూతనంగా ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా పొట్లూరి వీరశేషగిరిరావు, కార్యదర్శిగా శీతాల ప్రసాద్, కోశాధికారిగా పడ్డి రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా వేమూరి బాబురావు, సహయ కార్యదర్శిగా తలారి గోపాలకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా గంటా కనకారావు, ముదిగొండ నాగవారభద్రశాస్త్రీ, గొదావారి సత్యనారాయణ, పిట్టు శ్రీనివాసరావు, ప్రమాణస్వీకరం చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ శాఖ అధ్యక్షురాలు దండమూడి విజయలక్ష్మీ, సభ్యులు, తదితరలు పాల్గొన్నారు.

జగదీష్‌కు పలువురి అభినందన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నానికి చెందిన మాజీ కౌన్సిలర్ బండారు నాని తనయుడు బండారు జగదీష్ మణి చక్రవర్తి ఎంటెక్ కెమికల్ ఇంజనీరింగ్ గోవా లోని బిట్స్ పిలాని యూనివర్సిటీలో డాక్టరేట్ పీహెచ్‌డి సీటు దక్కించుకొవడం మచిలీపట్నానికే గర్వకారణమని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. జగదీష్ మణి చక్రవర్తి ఆదివారం యూనివర్సిటీకి వెళుతున్న సందర్భంగా శనివారం రవీంద్ర మాజీ కౌన్సిలర్ బండారు నాని నివాసానికి వెళ్లి జగదీష్ మణి చక్రవర్తి అభినందించి ఘనంగా సత్కరించారు. అనంతరం రవీంద్ర మాట్లాడుతూ బిట్స్ పిలానీ యూనివర్సిటీలో పిహెచ్ డి చేయడం కొరకు దేశం మొత్తంలో 15 మందిని ఎంపిక చేస్తే అందులో జగదీష్ ఒకరు కావడం మచిలీపట్నానికే గర్వకారణం అన్నారు. నగర అధ్యక్షుడు ఇలియాస్ షాషా, కార్యదర్శి పిప్పళ్ళ వెంకన్న, చిట్టూరి యువరాజు, కార్పొరేటర్ దేవరపల్లి అనిత పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని నిరసన

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : బదిలీ, ప్రమోషన్లపై వెళ్లిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలనికోరుతూ ఇబ్రహీంపట్నం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఇబ్రహీంపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎపిటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసిం, ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఎన్.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం అందించారు.

తల్లిపాలు అమృతం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : "తల్లిపాలు అమృతమే కాదు, అద్భుతం కూడా. రక్తంలో ఉండే యాంటీబాడీస్ కంటే తల్లిపాలల్లో ఉండే వ్యాధినిరోధక కణాలు 2వేల రెట్లు ఎక్కువ. పోతపాలు కంటే తల్లిపాలతో బిడ్డకి కలిగే లాభాలు అనేకం అనడంలో ఎటువంటి సందేహం లేదు" అని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బి. కవిత అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హోమ్‌లో డా॥సమరం అధ్యక్షతన శనివారం "తల్లిపాల ప్రాధాన్యత" అంశంపై సదస్సు జరిగింది. ఈసందర్భంగా . డాక్టర్ బి.కవిత మాట్లాడుతూ తల్లిపాలకి మించిన పాలు ఏవీ లేవని, చంటి బిడ్డలో రోగనిరోధక శక్తిని పెంపొందించి, సాధారణ వ్యాధులు నుండి రక్షణ కలిగిస్తాయని అన్నారు. తల్లిపాలు వల్ల బిడ్డకి సంరక్షణ కలగడమే కాకుండా తల్లికి కూడా మంచి ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు. డాక్టర్ పావని కూడా సదస్సులో ప్రసంగించారు.



మాట్లాడుతున్న డాక్టర్ బి.కవిత

గంజాయి కేసులో ఐదుగురికి రిమాండ్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో అక్రమంగా కేజీ 200 గ్రాముల గంజాయి అమ్ముతున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి నట్లు నందిగామ సీఐ కే హనీష్ పేర్కొన్నారు. శనివారం నందిగామ పోలీస్ స్టేషన్‌లో గంజాయి విక్రేతలను విలేకరుల సమావేశంలో హాజరపరిచారు. ఈ సందర్భంగా నందిగామ సిఐ కె.హనీహనీష్ మాట్లాడుతూ పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఉత్తర్వుల మేరకు డి.సి.పి.అజిత వేజెండ్ల సూచనలతో ఏసిపి జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో గంజాయి నిర్మూలన దిశగా పనిచేస్తున్నామని తెలిపారు. ఎస్ఐ సోమేశ్వరరావు సిబ్బందితో తనిఖీలు చేపట్టామని తెలిపారు. నందిగామ, కె.ఎమ్.ఆర్ హాస్పిటల్ సమీపంలో గంజాయి తరలిస్తున్న నందిగామ పట్టణానికి చెందిన వల్లంకొండ గోపి మరో అయిదుగురు యువకులను అదుపులోకి తీసుకొని విచారించామని పేర్కొన్నారు. వారి వద్ద నుండి ఒక కె.జి. 200 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. నందిగామ పట్టణం, మండలంలో ఎక్కడైనా గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, గంజాయి విక్రయించిన లేదా సేవించినా వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో నందిగామ ఎస్ఐలు సోమేశ్వరావు, పండు దొర, ఎఎస్ఐ రమేష్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


కేసు వివరాలు తెలుపుతున్న సిఐ హనీష్

యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌ను కలిసిన కాండ్రేగుల రవీంద్ర

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గుంటూరు జిల్లా వినుకొండ నియోజక వర్గంలో యువగళం పాద యాత్రలో ఉన్న నారా లోకేష్‌ని మాజీ ఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న అల్లుడు, టిడిపి నాయకులు కాండ్రేగుల రవీంద్ర శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్‌ను భారీ పూలమాలతో సత్కరించారు. పార్టీకి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కాండ్రేగుల రవీంద్ర తెలిపారు. నారా లోకేష్‌ను కలిసిన వారిలో పలువురు ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడకు టిడిపి నాయకులు ఉన్నారు.


నారా లోకేష్‌ను కలిసి సత్కరిస్తున్న కాండ్రేగుల రవీంద్ర

భజన మాస్టర్ మృతికి సంతాపం

ప్రజాశక్తి - నందిగామ : భజన మాస్టారు షేక్ హసన్ సాహెబ్ మతి పట్ల నందిగామ కెవిఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ తుర్లపాటి కోటేశ్వరరావు (టికెఆర్) శనివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.

50వ డివిజన్లో వెలంపల్లి పర్యటన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 50వ డివిజన్‌లో గల గొల్లపాలెంగట్టు కొండ ప్రాంతంలో పలు ప్రజా సమస్యలు పరిష్కారానికై శనివారం పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు విస్తతంగా పర్యటించారు. సుమారు రూ. 85 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన నాలుగు రిటైనింగ్ వాల్స్‌ను ప్రారంభించారు. సుమారు రూ. 45 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న వాటర్ పైప్ లైన్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ కొండప్రాంతం జెండా చెట్టు ఏరియాలో మినీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కషి చేస్తామని అన్నారు. కొండ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు లేకుండా వారి వారి సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తామన్నారు. స్థానిక సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేయటమే సిపిఎం లక్ష్యమన్నారు. దీన్ని అధికార పార్టీ నాయకులు కొందరు తనపై విమర్శలు చేయటం మానుకోవాలన్నారు. ఏ ప్రభుత్వాలు ఉన్నా గత నాలుగు దఫాలుగా ఈ డివిజన్ సిపిఎం గెలుస్తూ వస్తోందని, దానికి కారణంగా తాము ప్రజల పక్షాన నిలబడి పనిచేయటమే అన్నారు. వర్షాలకు కూలిపోయిన రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేయాలని తాను విఎంసి కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు. నూతన పైపులైను నిర్మాణం చేయాలని తాము ఎన్నో సార్లు కోరిన మీదటే నేడు పనులు చేపట్టారని గుర్తు చేశారు. ఎక్కువ కొండ ప్రాంతం కాబట్టి పేదలన్నారు. ఇంకా చాలా రోడ్లు నిర్మాణం చేయాల్సి ఉందని, వాటిపై కూడా దృష్టి సారించి స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ రాయన భాగ్యలక్ష్మి అభివృద్ధి పట్ల దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డివిజన్ పార్టీ ఇంచార్జ్ బంక విజయ, బంక శివ, బంక చాముండేశ్వరి, సైకం సాయి బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ కన్వీనర్లు, గహ సారధులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


రిటైనింగ్ వాల్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి, కార్పొరేటర్ సత్యబాబు

కూలి రేట్లు పెంచాలని 10 నుండి సమ్మె

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ముఠా కార్మికుల కూలీ రేట్ల ఒప్పందం రెండేళ్ళ పూర్తైయినా, ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా సంబంధిత యాజమాన్యలు పట్టించుకోకపోవటంతో ఈనెల 10వ తేదీ నుండి కార్మికులు నిరవధిక సమ్మెలోకి దిగుతున్నట్లు ముఠా కార్మిక సంఘం ఐక్యా కార్యాచరణ కమిటీ పిలుపు నిచ్చింది. కూలి రేట్లు పెంచాలని ఈనెల 10వ తేదీన సమ్మెకు దిగనున్న నేపథ్యంలో ఏఐటీయూసీ.. సిఐటియుసి . కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం వన్‌టౌన్ సామారంగ చౌకి సెంటర్లో కార్మికులతో భారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నగర ప్రధాన కార్యదర్శి ఎం. సీతారాములు, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఎం సాంబశివరావులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలు పెంచుతూ కార్మికుల మీద అదనపు భారం మోపుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హమాలీ నాయకులు వెంకటసుబ్బయ్య, నగర ముఠా కార్మిక సంఘం కార్యదర్శి వి. నాగేశ్వరరావు, అధ్యక్షులు సిహెచ్ శ్రీరామ్ మూర్తి, నగర ఏఐటియుసి కార్యదర్శి కొట్టు రమణారావు. సిఐటియు ముఠా కార్మిక సంఘం నాయకులు దాసు, చౌదరి, తిరుపతయ్య, కార్మికులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కమిటీ నాయకులు

పుంగనూరులో దాడిపై టిడిపి నిరసనలు

వన్‌టౌన్ : పుంగనూరులో జరిగిన దాడి ఆంధ్ర రాష్ట్రంలో ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్ విమర్శించారు. కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్‌లో ఉన్న గాంధీ బొమ్మ వద్ద సైకో జగన్మోహన్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నల్ల రిబ్బన్లు నోటికి కట్టుకుని పశ్చిమ టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

జగ్గయ్యపేట : వైసిపి నేతలకు ఓటమి భయం పట్టుకుందని ఓటమి కళ్ళముందే కనపడుతుందని దీన్ని ఓర్చుకోలేక పుంగనూరులో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో వైసిపి గుండాల రాళ్లదాడి చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం టిడిపి జాతీయ కోశాధికారి మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు.

ఎ.కొండూరు: చీమలపాడు విజయవాడ భద్రాచలం జాతీయ రహదారిపై తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో నిరసన వ్యక్తం చేశారు. హాజరైన తిరువూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ శావల దేవ దత్తు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కష్ణారెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు మండల పార్టీ ఉపాధ్యక్షుడు బి. పిక్లనాయక్ పాల్గొన్నారు.

తిరువూరు : టిడిపి నాయకులు, కార్యకర్తలు శనివారం తిరువూరు మెయిన్ రోడ్డు పాత శివాలయం వద్ద నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని టిడిపి నియోజవర్గ ఇన్ ఛార్జ్ శావల దేవదత్తు ఆరోపించారు.

మైలవరం : పుంగనూరులో మాజీ సిఎం చంద్రబాబు నాయుడుపై వైసిపి నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ శనివారం జి కొండూరులో తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేశారు.

వాదోపవాదాల నడుమ మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి కంచికచర్ల : గ్రామాల్లో టిడిపి తరపున గెలిచిన గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు గ్రామాలకు పట్టిన దరిద్రులని ఎంపిపి షేక్ బషీర్ అనుచిత వ్యాఖ్యలు చేయటం పట్ల మండల పరిషత్ సమావేశంలో సభ్యులు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కంచికచర్ల మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం శనివారం ఎంపిపి బషీర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో డిఎస్పీ ఎంపిటిసి బర్రె ఉదయ్ కిరణ్, టిడిపి ఎంపిటిసి వెంపరాల వెంకటేశ్వరరావులు సమస్యలను ప్రస్తావిస్తూ, అధికారులు, ప్రజాప్రతినిధులు తీరు పట్ల నిరసన తెలిపారు. ఈ సమయంలో ఎంపిపి బషీర్ మాట్లాడుతూ టిడిపి ప్రజాప్రతినిధులు చేత కాని వాళ్ళు గ్రామాలకు పట్టిన దరిద్రమని అభ్యంతర వ్యాఖ్యలు చేస్తూ హేళనగా మాట్లాడారు. దీంతో ఎంపిపి, బషీర్, ఎంపిటిసి వెంపరాల వెంకటేశ్వరరావు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సమావేశం ప్రారంభంలోనే బిఎస్పి ఎంపీటీసీ సభ్యుడు ఉదయ్ కిరణ్ తన ప్రాదేశిక నియోజకవర్గ పరిధిలో తనకు తెలియకుండానే లక్షలాది రూపాయలు నిధులు కేటాయించి కనీసం ప్రొటోకాల్ పాటించకుండా అభివద్ధి పనులకు తనను పిలవకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తూ సమావేశం మందిరంలోనే నేలపై కూర్చున్నారు. మండల పరిషత్ నిధులు 12 లక్షల రూపాయల వ్యయంతో చేసిన సిసి రోడ్డు ఎవరి ప్రయోజనాల కోసం నిర్మించారని ప్రశాంచారు. అంబేద్కర్ కాలనీలో రోడ్డు లేక పేదలు అవస్తలు పడుతున్నా అక్కడి రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయించకుండా వివక్షత చూపుతున్నారని ఆరోపించారు. ప్రొటోకాల్ అమలులో ఎప్పుడు ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూస్తామని తహశీల్దార్ శంకర్ బాబు నచ్చచెప్పడంతో ఉదయ్ కిరణ్ శాంతించాడు సమావేశం ప్రారంభం నుంచే బి.ఎస్.పి ఎంపీటీసీ బర్రె ఉదయ్ కిరణ్ గనియాత్కూరు ఎంపీటీసీ సభ్యుడు వెంపరాల వెంకటేశ్వరరావు గ్రామాలలో జరుగుతున్న అభివద్ధి పనులు తదితర అంశాలపై ప్రశ్నించటంతో సమావేశం గరం గరం గా సాగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షుడు మాట్లాడుతూ గత ప్రభుత్వాల కంటే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని గ్రామాల అభివద్ధికి టిడిపి నుంచి గెలుపొందిన సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు అభివద్ధి నిరోధకులుగా తయారయ్యారని సమావేశంలోని తీవ్రంగా ఆరోపించారు గని హత్తుకూరు ఎంపీటీసీ సభ్యుడు వెంపరాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అభివద్ధి పనుల మీద సమీక్షలు చేస్తుంటే ఆవేశపడటం తగదని గత ప్రభుత్వం పై విమర్శలు చేయటం పద్ధతి కాదని ప్రజలు ఎన్నుకున్న మీరు గ్రామాలలో అభివద్ధి పనులు పక్షపాతం లేకుండా పనులు నిర్వహించాలని సూచించారు. తహశీల్దారు శంకర్ బాబు మాట్లాడుతూ గత నెల 21వ తారీకు నుంచి ఈనెల 21వ తారీకు వరకు ఓట్ల నమోదుపై వెరిఫికేషన్ జరుగుతుందని స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.


మండలం సమావేశంలో నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్న బీఎస్పీ ఎంపిటిసి బర్రె ఉదయ్


విద్యార్థులతో అప్‌కాస్ట్ సెక్రటరీ అపర్ణ, మురళీకృష్ణ

సైన్సు సెంటర్లో గీతా యంగ్ సైంటిస్ట్ ఆవిష్కార్-23 అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను వెలికి తీసేందుకు గీతా యంగ్ సైంటిస్ట్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలను అప్కాస్ట్ మెంబర్ సెక్రటరీ వై.అపర్ణ ప్రశంసించారు. శనివారం విజయవాడలోని ప్రాంతీయ వైజ్ఞానిక కేంద్రంలో జరిగిన గీతా యంగ్ సైంటిస్ట్ ఆవిష్కార్- 2023 అవార్డుల ప్రదాన సభ భవానీపురం అప్‌కాస్ట్ (సైన్సు సెంటర్‌లో) శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అపర్ణ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు సైన్సు పట్ల మక్కువ పెంచుకుని, తమలోని సృజనాత్మక శక్తిని వెలికితీయాలని కోరారు. గీతా సంస్థ ఛైర్మన్ వలివేటి మురళీకష్ణ మాట్లాడుతూ బాల శాస్త్రవేత్తను ప్రోత్సహించేందుకు గీతా సంస్థ ఏడాది పొడవైన ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లుగా వివరించారు. ఆప్‌కాస్ట్ ప్రాజెక్టు ఆఫీసర్ జె. ఢిల్లీశ్వరరావు మాట్లాడుతూ పిల్లల్లో ఉండే వైజ్ఞానిక ఆలోచనలు ఆచరణలో పెట్టే ఏ ప్రయత్నం అయినా ఆప్కాస్ట్ ప్రోత్స హించడం తథ్యమన్నారు. అనంతరం జాతీయ స్థాయిలో నిర్వహించిన ఆవిష్కార్ పోటీల విజేతలకు బహుమతి ప్రధాన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆప్‌కాస్ట్ ప్రాజెక్టు ఆఫీసర్ జె.ఢిల్లేశ్వరరావు, సి.ఏ.ప్రసాద్, శ్రీమన్నారాయణ మూర్తి, ఆప్కాస్ట్ బాపట్ల జిల్లా కో-ఆర్డినేటర్ పవని భాను చంద్ర పాల్గొన్నారు.

టాలెంట్ పరీక్షలో డిఎస్‌ఎం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - భవానీపురం : విద్యాధరపురంలో గల దళవాయి సుబ్బరామయ్య (డిఎస్‌ఎం) నగరపాలక సంస్థ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో జరిగిన ఎన్.ఎం.ఎం.ఎస్. టాలెంట్ పరీక్షలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో ఉత్తీర్ణత సాధించిన కామినేని సుమంత్, షేక్ రిజ్వానా, గోరంట్ల జశ్వంత్ సాయిలకు విద్యా శాఖ పంపిన సర్టిఫికెట్లను దళవాయి సుబ్బరామయ్య నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాతంగి కోటయ్య విద్యార్థులకు అందజేశారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వీరికి ఇప్పటి నుండి నాలుగు సంవత్సరాల పాటు ఏటా రూ.12 వేలు నగదు పారితోషికం లభిస్తుందన్నారు.

రైతుబజారు టమాటాలు బ్లాక్‌లోకి...

● ఎస్టేట్ అధికారితో వ్యాపారుల కుమ్మక్కు..? ● దొడ్డి దారిన షాపుల్లోకి టమాటా ట్రేలు తరలింపు



ప్రజాశక్తి-గన్నవరం : ప్రస్తుతం టమోటాల ధర వింటేనే ప్రజల గుండె జల్లు మంటోంది. చాలాచోట్ల వందల రూపాయలు పెట్టి టమోటాలు కొనలేని పరిస్థితినెలకొంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సబ్సిడీపై 50 రూపాయలకే టమోటాలను రైతుబజారుల ద్వారా విక్రయిస్తోంది. ఈ సబ్సిడీపై అందించే టమోటాలు కూడా బ్లాక్‌లోకి తరలించి అధికారులు, వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. గన్నవరం రైతుబజారులో ఇలా బ్లాక్ మార్కెట్‌లోకి తరలిపోవడంపై వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గన్నవరం రైతుబజారుకు శనివారం టమోటాలు కె.జీ.50 రూలకే గవర్నమెంట్ సబ్సిడీ పై అందజేసేందుకు 30 ట్రేలు వచ్చాయి. పది ట్రేలు జనానికి విక్రయించి 20 ట్రేలు షాపుల్లోకి తరలించి కేజీ 100 నుంచి 130 రూపాయలకే అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని వినియోగదారులు వాపోతున్నారు. ఎస్టేట్ అధికారితో కొంతమంది వ్యాపారులు కుమ్మక్కై ఈ విధంగా టమాటాలు బ్లాక్ లోకి తరలించి సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలున్నాయి. తిలా పాపం తలా పిడికెడు అన్నట్లుగా కొంతమంది వ్యాపారులు ఎస్టేట్ అధికారి కలిసి వాటాలు వేసుకుంటున్నారని జేబులు నింపుకుంటున్నారని రైతుబజార్ లోని షాపుల వారు బహిరంగంగా విమర్శిస్తున్నారు. దీనిపై గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ప్రజలకు దక్కాల్సిన టమాటాలు వ్యాపారుల జేబులు నింపుకొని ఎందుకు ఉపయోగపడుతున్నాయి అన్న పరిస్థితి ఉంది. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు, పాలకవర్గం చైర్మన్ రంగంలోకి దిగి వాస్తవాలను పరిశీలించాలని కోరుతున్నారు. టమాటాలు 30 ట్రెలు మాత్రమే వస్తున్నాయి. ఉదయం 9 గంటల నుంచి అందుబాటులోకి ఉన్నాయని అధికారులు ప్రకటన చేయగా జనం ఎగబడ్డారు. గంట తర్వాత టమాటాలు అయిపోయినాయని చెప్పడంతో విస్తుపోయారు. వేరే షాప్ లోకి వెళ్లి టమాటాలు అడిగితే కిలో 130 రూపాయలు నుంచి 150 రూపాయలు వరకు చెప్పడం గమనార్హం. టమాటాలు కేజీ 250 రూపాయలకు చేరినప్పటి నుంచి రైతు బజార్లో ఫలుదపాలుగా కేజీ 50 రూపాయలకు ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేసిన సమయంలో ఎస్టేట్ అధికారితో కలిసి వ్యాపారులు కుమ్మక్కై బ్లాక్ మార్కెట్ చేశారని విమర్శలు బాగా వినిపిస్తున్నాయి. వీరి మీద మార్కెటింగ్ శాఖ నిఘా లేకపోవడంతో ఇష్టానుసారంగా దోపిడీ చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.



సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఘంటసాల : గడపగడపకూ మన ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో రోడ్ల అభివద్ధి చేస్తున్నట్లు తాడేపల్లి సర్పంచ్ పడమట సీతామహాలక్ష్మి అన్నారు. ఘంటసాల మండలం తాడేపల్లి ఎస్సీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.6 లక్షలతో నిర్మిస్తున్న 117 మీటర్ల సిమెంట్ రోడ్డు పనులను సర్పంచ్ సీతామహాలక్ష్మీ, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, జడ్పీటీసీ తుమ్మల మురళీ కష్ణ, వైసీపీ నేత పడమట వీర కుమార్ శనివారం కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తాడేపల్లి గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎస్సీ కాలనీకి వచ్చిన ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు రోడ్డు సమస్యను కాలనీ వాసులు చెప్పగా నేడు ఎమ్మెల్యే ఆదేశాలతో సీసీ రోడ్డు నిర్మాణం చేస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొల్లూరి విజయ, వార్డు మెంబర్లు వార్డు జె శ్రీనివాస రావు, మహేష్, పిచ్చేశ్వరరావు, పిఏసీఎస్ చైర్పర్సన్ తాతినేని కష్ణారావు, మాజీ సర్పంచ్ తాతా సీతారామయ్య, వైసీపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంటకాల్వ పూడికతీత ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ రూరల్ మండల పరిధిలోని మల్లాయపాలెంలో టిడిపి నాయకులు వెనిగండ్ల రాము వితరణతో పంటకాలువ పూడిక తీత పనులకు ప్రొక్రేన్‌లతో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల మాట్లాడుతూ నాలుగేళ్ళుగా మల్లాయపాలెం కాలువలు పూడిక తీయక పోవటంతో రైతుల పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకటరావు, రైతులు లింగం చిట్టిబాబు, అందుగుల ఏసుపాదం, సర్దార్ బ్యాగ్, షేక్ నూర్‌అహ్మద్, మహమ్మద్ వలి, అబ్దుల్ ఖాదర్, జానీభాష, హన్ను, అబ్దుల్ అజీమ్, బాబూలా, ఎండి నజీర్, అబ్దుల్ కయుం పాల్గొన్నారు.



కాలవ పనులు ప్రారంభిస్తున్న వెనిగండ్ల రాము

'ఉపాధి'లో అవకతవకలకు పాల్పడితే చర్యలు



సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-ఘంటసాల : ఉపాధిహామీ పథకం పనుల్లో అవకతవకలకు పాల్పడినట్లు నిర్ధారణ అయితే ఎవరిని ఉపేక్షించబోమని ప్రీసైడింగ్ అధికారి నాంచారావు హెచ్చరించారు. 17వ సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎన్ఆర్జీఎస్ కార్యాలయం వద్ద శనివారం జరిగింది. 2022 ఏప్రియల్ నుంచి 2023 మార్చి 31 వరకు మండలంలో 8 కోట్ల 86 లక్షల 74 వేల 253 పని దినాలకు సంబంధించి తనిఖీ రిపోర్లను సీఆర్పీలు సామాజిక తనిఖీ ప్రజావేదిక ముందు సమర్పించారు. ఉపాధి హామీ పథకం పనుల్లో మస్తర్ల వెరిఫికేషన్లో లోపాలు, గహనిర్మాణ పథకానికి సంబంధించి పని ఎక్కువగా చూపించటం, ఇతర అంశాల్లో జరిగిన అవకతవకలపై సీఆర్పీలు తమ రిపోర్టులను చదివి వినిపించారు. దీనిపై అధికారులు 2 లక్షల వరకు రికవరీకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఏపీడీ రమణరావు, జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీలత, అంబుడ్యాస్ మెన్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కె.వి.సుబ్బారావు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఓటర్ల సవరణ పారదర్శకంగా నిర్వహించాలి : కలెక్టర్



ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపట్టి స్వచ్ఛమైన జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. రాజాబాబు ఎన్నికల అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు ఎన్నికల అధికారులు, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితా సవరణ, నులిపురుగుల నివారణ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం తప్పనిసరిగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటర్ల జాబితా సవరణ పూర్తి వివరాలు తెలియజేయాలన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే వారి నుండి స్వీకరించి భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యేలా చూడాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఒక రిజిస్టరులో సమావేశము తీర్మానాలు (మినిట్స్) సజావుగా నమోదు చేసి ఏ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిఎల్ఏలు, ఎన్నికల అధికారులు, ఎవరెవరు పాల్గొన్నారో అందరి పేర్లు తప్పనిసరిగా పేర్కొనా లన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా పకడ్బందీగా పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ చేయాలన్నారు. ఎలాంటి ఆధారపత్రాలు తీసుకోకుండా ఉన్న ఓట్లను తొలగిస్తే బాధ్యులైన వారి పైన క్రమశిక్షణ చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈనెల 10వ తేదీ నుండి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో ఓటర్ల నమోదు అధికారులు (ఈఆర్వోలు), ఏఈఆర్ వో లు మునిసిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు పూర్తి చేసేందుకు రోజువారి లక్ష్యాలతో చర్యలు తీసుకుంటున్నాం: కలెక్టర్

కష్ణాజిల్లాలో ప్రాధాన్యత భవనాల నిర్మాణాలను పూర్తి చేసేందుకు రోజువారి లక్ష్యాలతో చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు శనివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయవాడ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో హౌసింగ్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, హ్యాండ్లూమ్ డే, స్వమిత్వ, వ్యవసాయ అనుబంధ, జగనన్న సురక్ష, జేకేసి , ఆడుదాం ఆంధ్రాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమనికి కలెక్టరేట్ చాంబర్ నుండి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుతో పాటు జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ , డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు పలు శాఖలకు సంబంధించిన అధికారులు హాజరయ్యారు. సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ కష్ణాజిల్లాలో ప్రాధాన్యత భవనాల నిర్మాణాలకు సంబంధించి 378 రైతు భరోసా భవనాల్లో 103 భవనాలు పూర్తి అయ్యాయని తెలిపారు, 268 వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలలో 70 పూర్తి కాబడి మిగిలినవి పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న ప్రాధాన్యత భవనాలను సెప్టెంబర్ లోపల పూర్తి చేస్తామని తెలిపారు.



అంగన్వాడీ కేంద్రాల సందర్శన

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : స్త్రీ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం విజయసునీత మచిలిపట్నలోని అంగన్వాడి కేంద్రాలను శనివారం సందర్శించారు. మచిలీపట్నం మండలంలోని ఎస్.ఎన్ గొల్లపాలెం, ఎస్.యెస్. గొల్లపాలెం అంగన్వాడి కేంద్రంలో పిల్లలను ఎత్తులు, బరువులు పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలకు టి హెచ్ అర్ పంపిణీ చేశారు. అనంతరం మచిలీపట్నంలోని శిశు గహ బాల సదనం ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా స్త్రీ శిశు అభివద్ధి సాధికారిత అధికారిని ఎస్ సువర్ణ , మచిలీపట్నం సీడిపిఓ కె గ్లోరి మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.



టిడిపి మహాశక్తిపై ప్రచారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని డోకిపర్రు గ్రామంలో మహాశక్తి కార్యక్రమంలో భాగంగా శనివారం టీడీపీ మినీ మేనిఫెస్టో వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గుడ్లవల్లేరు మండల టీడీపీ అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, అడుసుమిల్లి రామ్మోహన్ రావు, వీరమాచినేని శివ, చిలకా కోటేశ్వరరావు, సందోలు సుబ్రహ్మణ్యం, పొలిమేట్ల వేణుబాబు, నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షరాలు తూము పద్మజ, గుడ్లవల్లేరు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు తెల్లాకుల నాగలక్ష్మి టీడీపీ అంగన్వాడీ నియోజకవర్గ అధ్యక్షురాలు కొల్లి రమ్య, గుడివాడ టౌన్ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, మరీదు నాగలక్ష్మి పాల్గొన్నారు.

విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలికి ఆత్మీయ సత్కారం

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలోని పీకే నర్సారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా గత నెల 31 వ తారీకు వరకు విధులు నిర్వహించి వాలంటరీ రిటైర్మెంట్ (విఆర్ఎస్) ద్వారా రిటైర్ అయిన విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు బండి రమాదేవికి శనివారం సాయంత్రం ఆ పాఠశాల ఉపాధ్యాయ కుటుంబం అభినందన సభ నిర్వహించారు. పాఠశాలలో విద్యాభివద్ధికి, విద్యార్థులను క్రమశిక్షణగా తీర్చిదిద్దటంలోను, వారికి నాయకత్వ లక్షణాలు అలవర్చడంలో చేసిన కషి అనిర్వచనీయమని ఆ పాఠశాల ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ సందర్భంగా బండి రమాదేవి, భోగాది వెంకటేశ్వరరావు దంపతులను శాలువాలతో పూలదండలతో జ్ఞాపకాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ అభినందన సభ కార్యక్రమాన్ని ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం ఎస్ ఆర్ లక్ష్మి అధ్యక్షతననిర్వహించారు.



విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలిని సత్కరిస్తున్న దృశ్యం

నేడు మల్లవల్లికి పవన్ కళ్యాణ్ రాక

ప్రజాశక్తి - గన్నవరం : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదివారం గన్నవరం నియోజకవర్గం మల్లవల్లి గ్రామంలో పర్యటించనున్నారు. భూములు కోల్పోయిన 124 మంది రైతు కుటుంబాలను పరామర్శించనున్నారు.

చంద్రబాబు డైరెక్షన్లోనే విధ్వంసకాండ

కారుమూరి, మల్లాది విష్ణు, నందిగామ సురేష్ ఆరోపణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లోనే పుంగనూరులో విధ్వంసకాండ జరిగిందని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు, బాపట్ల ఎంపి నందిగామ సురేష్ ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శనివారం వారు మీడియాతో మాట్లాడారు. కుప్పం కోట కూలిపోతుందనే భయంతోనే మంత్రి పెద్దిరెడ్డిపై బాబుకు అక్కసు అని, అందుకే డాన్ అవతారమెత్తి దాడులకు ఉసిగొల్పారని విమర్శించారు. టిడిపి అరాచక దాడులపై సమగ్ర విచారణ జరగాలన్నారు. అంగళ్లులో పథకం ప్రకారమే టిడిపి నేతలు విధ్వంసం సృష్టించారని, అధికారం కోసం చంద్రబాబు ఎంతకైనా తెగిస్తారని ఈ ఘటనతో మరోసారి రుజువైందని అన్నారు. శాంతిభద్రతలను పరిరక్షించే పోలీసులపైనే కర్రలతో దాడికి తెగబడ్డారని, పోలీసు వాహనలను తగలబెట్టడం దుర్మార్గమైన చర్యగా వారు అభివర్ణించారు. ఒకవైపు ఆయనే అల్లర్లు సృష్టిస్తూ.. మరోవైపు తనకు భద్రత కల్పించాలని పార్లమెంటులో ఆ పార్టీ ఎంపిలతో అడిగించడం విడ్డూరంగా ఉందన్నారు.

16 నుండి ఎంబివికె కంప్యూటర్ శిక్షణ ప్రారంభం

14లోగా దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని రాఘవయ్య పార్కు సమీపంలో గల ఎంబి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన నిర్వహిస్తున్న కంప్యూటర్ శిక్షణలో భాగంగా ఈనెల 16వ తేదీ నుండి కొత్త బ్యాచ్‌లను ప్రారంభించనున్నట్లు ఎంబివికె శిక్షణా విభాగం కన్వీనర్ యు.వి.రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ట్యాలీ ఇన్ అడ్వాన్స్, ట్యాలీ ఇన్ జిఎస్‌టి, పేజ్ మేకర్ అండ్ ఫోటోషాప్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ ప్రతిరోజూ ఉదయం 8 నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఆసక్తికలవారు 0866-2578044 నెంబరులోగానీ, గవర్నరుపేట రాఘవయ్య పార్కు, ఆకులవారి వీధిలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలోగానీ ఈనెల 14వ తేదీలోపు సంప్రదించాలని కోరారు.

సైన్స్ ప్రయోగాలు మానవాళి మనుగడకు ఉపయోగ పడాలి

హిరోషిమా డే సదస్సులో ఆచార్య వి అంజిరెడ్డి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆధునిక సాంకేతిక ప్రయోగాలు మానవాళి మనుగడ కోసం దోహదపడాలని, సంపాదన కోసం కాకుండా విజ్ఞానం కోసం విద్యార్థుల పాఠ్యాంశాలు ఉండాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రాజకీయ శాస్త్ర ఆచార్యులు వి అంజి రెడ్డి అన్నారు. 1945లో జపాన్‌లోని హిరోషిమా నగరం మీద అమెరికా అణు బాంబులు ప్రయోగం చేసిన రోజును పురస్కరించుకుని దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకులు ఎస్ కల్పన, ఇస్కఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ పిచ్చయ్య, కార్యదర్శి మోతుకూరి అరుణ కుమార్ పాల్గొన్నారు.

మహిళలపై నేరాల నియంత్రణలో పాలకులు విఫలం

(మొదటి పేజీ తరువాయి)



బాపులపాడు ఎంజి నగర్లో యాత్రకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

కారణమన్నారు. ఈ దారుణమారణ కాండ బాహ్య ప్రపంచానికి తెలియకుండా ఇంటర్నెట్ సేవలను సైతం నిలిపివేశారని పేర్కొన్నారు. అక్కడ మహిళలపై జరుగుతున్న అకృత్యాలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నా ప్రధాని మోడీ నోరుమెదపకపోవడం దారుణమన్నారు. అక్కడి రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టనట్లు వ్యవహరిస్తోందన్నారు. మణిపూర్ ఘటనలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని గుర్తుచేశారు. అక్కడ శాంతిభద్రతల పరిరక్షణకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు యువతపై మత్తుపదార్థాలు, ఇతర చెడు ప్రభావాలు పడుతున్నాయని, దీంతో మహిళలకు భద్రత కరువైందని అన్నారు. మహిళలు అదృశ్యమవుతున్నారని పేర్కొన్నారు. లైంగిక వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. వీటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. మద్యం, మత్తు పదార్థాల నియంత్రణ, నివారణకు కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. వీటికి బానిసలైన యువతకు డి ఎడక్షన్ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. వారంలో ఒకరోజు పూర్తిగా మద్యం విక్రయాలను నిలిపివేసి డ్రై డేను పాటించాలన్నారు. మహిళలపై హింసను అరికట్టేందుకు అవసరమైన చట్టాలను తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మహిళల సమస్యల పరిష్కారానికి ఈనెల 8న విజయవాడ జింఖానా గ్రౌండ్లో జరిగే యాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈయాత్ర బృందంలో ఐద్వా సహాయ కార్యదర్శులు వై.సత్యవతి, సిహెచ్.రమణి, కళాకారులు వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, విజయ, సుజాత, దుర్గ ఉన్నారు. గుడివాడ, హనుమాన్‌జంక్షన్, మచిలీపట్నంలలో జరిగిన కార్యక్రమాల్లో ఐద్వా కష్ణాజిల్లా కార్యదర్శి వీరమాచినేని జ్యోతి, ఐద్వా గుడివాడ పట్టణ అధ్యక్షురాలు కుమారి, కోశాధికారి వీరమ్మ, వికెఆర్ వివిఎన్‌బి కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ వి.కోదండరామయ్య, కళాశాల డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌హెచ్‌వి.ప్రసాదరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డి.దిలీప్, బాపులపాడు మండల నాయకులు నల్లి అనిత, బేతా అరుణ, స్థానిక మహిళలు షేక్ గౌస్య, మద్దాల దుర్గా, షేక్ మాలిన్, సుంకర సత్యవతి, రైతు సంఘం మండల కార్యదర్శి తోట సాంబశివరావు, నాయకులు మధు, ఐద్వా మచిలీపట్నం నగర అధ్యక్ష కార్యదర్శులు విజయలక్ష్మి, సుజాత, నాయకులు బి.భవానీ, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE; VIJAYAWADA
I.A.No.833/2019
IN
I.A.No.834/2019
IN
O.S.No.379/2015

Between:
Kanuru Subbaiah Chowdary and another ....Petitioners
And
Kanuru Nagabhushanam and others .... Respondents

To
R-5 Narra Koteswaramma, W/o.Nagarjun, Hindu, aged about 67 years, R/o.64-9-14, Ramalayam Street, Patamata Lanka, Vijayawada.
R-6 Mohammad Abbas Hussain, S/o.Late Dawood, Muslim, aged about 68 years, Properties, R/o.D.No.31-15-8, Flat No.103, Dhanalakshmi Grand Apartments, Katurivari Street, Gunadala, Vijayawada

Please take notice that the above named Petitioners got filed the above numbered Application against you and others praying the Hon'ble Court for passing of ad-interim inunction and the same stands posted to 01.09.2023 for your appearance.

Therefore, you are hereby directed by this notice to appear before this Court on the above said date at 10.30 a.m., in person or through your advocate to answer the said suit. Else, the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/- GOLI NARASIMHA RAO
GOLI RAMA DEVI
ADVOCATES
D.No.32-13/1-3, ANJAIAH STREET
NEAR SIVALAYAM
MOGALRAJPURAM VIJAYAWADA-10.

IN THE COURT OF II ADDL., SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
I.A.NO. 201/2022 IN I.P.NO. 8 /2018

BETWEEN:-
ANNE VENKATA VIJAYA KUMAR. ....PETITIONER
AND
BUSI SRINIVASA RAO AND ANOTHER ..RESPONDENTS

1st RESPONDNT:- Busi Srinivasa Rao S/o. Vedanta Rao R/o. D.No.5-184, Bhagyanagar Colony, Kanuru Village, Penamaluru Mandalam, Krishna District

Please take Notice that the above Petition is filed against you and the same is posted on 17-08-2023 for your appearance. Therefore you are hereby directed to appear on 17-8-2023 at 10.30 A.M, either in Person or through your Advocate before the Honourable Court and in default the matter will be decided exparte.

(BY ORDER OF THE HONOURABLE COURT)

MD.HAYAD B.Com., B.L.,
ADVOCATE
41-9-18, L.R.K. Towers,
SF-2, 2nd Floor,
Ramalayam Street,
Naidupeta, Krishna lanka,
Vijayawada-13.

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.ఎ.నెం.70/2022 ఇన్ ఇ.పి.నెం.79/2018 ఇన్ ఒ.ఎస్.నెం. 160/2014

Between:
Kuppili Babu Rao (Died)
1) Kuppili Radha, W/o. (Late) Babu Rao, Aged 54 Years, House Wife, Boggula Dibba, ILTD Centre, Rajamahendravaram.
2) Kuppili Mohana Krishna Chaitanya Reddy, S/o. (Late) Babu Rao, Aged 32 Years, Private Employee, Boggula Dibba, ILTD Centre, Rajamahendravaram.
...Petitioners /D.H.R's
AND
M.V.V.S.D.Prasad, S/o. Venkata Ramana, Aged 48 Years, Ref. PF No. 09901012, TT Guest House Kalasi, Commercial Department, Railway Station, Vijayawada.
...Respondent /J.D.R

పై దావాలోని ప్రిన్సిపల్ డి.హెచ్.ఆర్ అయిన కుప్పిలి బాబూరావు ది.19-11-2019వ తేదీన ఇంటెస్టేట్‌గా మరణించినందున (1) కుప్పిలి రాధ, భర్త: (లేటు) బాబూరావు, (2) కుప్పిలి మోహన కృష్ణ చైతన్య రెడ్డి అనే చైతన్య, తండ్రి: (లేటు) బాబూరావు ప్రిన్సిపల్ డి.హెచ్.ఆర్.కు వారసులైనందున వారిని పై దావాలో పార్టీలుగా చేర్చుమని కోరుచూ వేసిన పిటీషనుపై ఇందలి రెస్పాండెంటు /జె.డి.ఆర్.ను సంజాయిషీ కోరుతూ నోటీసు ఎన్నిమార్లు పంపిననూ తీసుకొనకుండా తప్పించుకొనుచున్నారు. **ది.21-08-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు రెస్పాండెంటు /జె.డి.ఆర్ శ్రీ కోర్టు వారి ఎదుట వ్యక్తి గతంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇవ్వవలెను.** అట్లు కాని ఎడల వారి పరోక్షంలో కేసు నిర్ణయించబడును. శ్రీ కోర్టు వారి ఆదేశానుసారం జారీ చేసిన బహిరంగ ప్రకటన.

జి.డి.ప్రసన్న కుమార్, అడ్వకేట్,
పిఠాపురం. సెల్: 93953 89211

సర్టిఫికెట్స్ పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, ఎల్లంకి గ్రామానికి చెందిన మల్లెల రాజేష్, S/o మల్లెల శ్రీనివాసరావు అక్షర హై స్కూల్ కంచికచర్ల పదో తరగతి రిజిస్ట్రేషన్ నెంబర్-2025222993 2018 మార్చి ఇంటర్మీడియట్ రిజిస్ట్రేషన్ నెంబర్ 1812124729 2020 జూలై గల సర్టిఫికెట్లు ఎల్లంకి నుండి కంచికచర్ల బైక్పై వెళ్తుండగా మార్గమధ్యలో పోయినవి దొరికిన వారు ఈ కింది ఫోన్ నెంబర్ కి తెలియజేయగలరు.

మల్లెల రాజేష్,
ఎల్లంకి గ్రామం,
వీరులపాడు మండలం,
ఎన్టీఆర్ జిల్లా,
ఫోన్ నెంబర్-9502314110

IN THE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE; VIJAYAWADA
I.A.No.834/2019 IN O.S.No.379/2015

Between:
Kanuru Subbaiah Chowdary and another ....Petitioners
And
Kanuru Nagabhushanam and others ....Respondents

To
R-5 Narra Koteswaramma, W/o.Nagarjun, Hindu, aged about 67 years, Ft/o.64-9-14, Ramalayam Street, Patamata Lanka, Vijayawada.
R-6 Mohammad Abbas Hussain, S/o.Late Dawood, Muslim, aged about 68 years, Properties, R/o.D.No.31-15-8, Flat No.103, Dhanalakshmi Grand Apartments, Katurivari Street, Gunadala, Vijayawada

Please take notice that the above named Petitioners got filed the above numbered Application against you and others praying the Hon'ble Court for passing of Final Decree in pursuance of the Preliminary Decree dated 19-8-2016 passed in the above suit and the same stands posted to 01.09.2023 for your appearance.

Therefore, you are hereby directed by this notice to appear before this Court on the above said date at 10.30 a.m., in person or through your advocate to answer the said suit. Else, the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/- GOLI NARASIMHA RAO
GOLI RAMA DEVI
ADVOCATES
D.No.32-13/1-3, ANJAIAH STREET,
NEAR SIVALAYAM,
MOGALRAJPURAM, VIJAYAWADA-10.

మహారాజశ్రీ సత్తుపల్లి సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఇ.పి. నెం. 8/2017 ఇన్ ఓ.యస్.నెం. 38/2009

బిట్వీన్ :
గుడిమెట్ల మోహన్‌రావు ... డిహెచ్ఆర్
మరియు
లగడపాటి నాగప్రసాద్ ... జెడిఆర్

టు :
జెడిఆర్ : లగడపాటి నాగప్రసాద్, తండ్రి : వెంకటేశ్వరరావు, వయస్సు 49 సం॥లు, వ్యవసాయం, లంకా శేషయ్య బంజరు, పెనుబల్లి మండలం, ఖమ్మంజిల్లా, తెలంగాణా ప్రస్తుత నివాసం : కేరాఫ్ తంగిరాల దుర్గమ్మ, ఇంటి నెం. 14-382, నడిం తిరువూరు, తిరువూరు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

డిహెచ్ఆర్ డిక్రీ దాఖలా బాకీని వసూలు పరచుటకుగాను ఇ.పి. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలం పరచుట ద్వారా బాకీ వసూలు చేసుకొనుటకు దాఖలు చేసిన ఇ.పి.లో జెడిఆర్‌కు సి.పి.సి. ఆర్డరు 21 రూలు 64 ప్రకారం నోటీసులు ఎన్నిసార్లు పంపిననూ నోటీసులు అమలు జరిగియుండలేదు. కావున శ్రీ కోర్టువారు జెడిఆర్‌కు ఇ.పి.లో నోటీసులను పత్రికాముఖంగా ప్రచురణ జరిపించుట ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు దయ చేయించియున్నారు.

కావున జెడిఆర్ ది. 24-8-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు తాను స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ కోర్టుకు హాజరై కోర్టు వారికి తన సంజాయిషీ తెలుపుకొన వలసినది. వాయిదా రోజున జెడిఆర్ కోర్టుకు రానియెడల శ్రీ కోర్టువారు జెడిఆర్‌ను ఎక్స్‌పార్టీ చేసి తన పరోక్షమందు ఇ.పి.ని తీర్మానించెదరని శ్రీ కోర్టువారి సంజాయిషీ పొంది పత్రికాముఖంగా ప్రచురణ చేయించడమైనది.

(కోర్టువారి అనుమతితో)

వాయిదాతేది: 24-8-2023
తిరువూరు
తేది: 5-8-2023

సిహెచ్.కృష్ణప్రసాద్,
నాగుబండి రామకృష్ణ,
అడ్వకేట్స్, సత్తుపల్లి.
సెల్ : 9885636625.

IN THE HONOURABLE COURT OF THE MACT CUM 3rd ADDL DISTRICT JUDGE AT SRIKAKULAM
MVOP.NO.59/2022

Between:
Dali Srinu. ...petitioner
And:
Pilli Gopi and others ...Respondents
To,
1st Respondent address :- Pilli Gopi s/o Venkateswararao, Hindu, aged 21 yrs, Thugrlapadu village, Chandralapadu mandal, now at Slate school, Poranki village, penamaluru Manadal, krishana District. Rider of the Pulsar bike bearing No.AP.16YDT/R5475.

Take notice that the above MVOP Claim of compensation filed by the petitioner against you posted to **17.8.2023** for notice to the ist respondent.you should appear in person or through an Advocate **at 10.30 AM** on the above said date in the above court, if you fails to appear on 17.8.2023, otherwise the matter will be decided expartee..

(By order of the court)

JALLU THIRUPATIRAO
JALLU SOMESWARI
ADVOCATES FOR THE PETITIONER,
SRIKAKULAM,
CELL NO.9440149525.

IN THE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
S.O.P.No.15/2023

Between:-
Bhogavalli Asha Latha and 3 others ...Petitioner
And
Nil ...Respondents

పై నెంబరు గల పిటీషన్ లోని పిటీషనర్స్‌లలో 1వ పిటీషనర్‌కు భర్త గారైన మరియు మిగిలిన పిటీషనర్స్‌కు తండ్రి గారైనా భోగవల్లి శ్రీనావాసరావు, తండ్రి అప్పారావు గారు, వారు జీవించి ఉండగా వారు గౌరవనీయులైన 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో O.S.No.1200/2009 అను దావాను ప్రతివాదులపై వాది తన యొక్క అనుభవ భుక్తములో వున్న దావా ఆస్తిని ప్రతివాదులకు లీజుకు యిచ్చినట్లు సదరు లీజు అగ్రిమెంటు కండీషన్లు అతిక్రమించినారు అని చెప్పి ప్రతివాదులను దావా ఆస్తి నుండి ఖాళీ చేయించుటకు గాను eviction దావాను file చేసినారు. సదరు దావాలో వాదికి రావలసిన అద్దె సొమ్ము కోర్టు వారు ప్రతివాదులు file చేసిన I.A.No. 252/2011 ప్రకారం దావా సంబంధిత ఆస్తికి సంబంధించి ప్రతీనెలా అద్దెలు కోర్టువారి అకౌంటు నందు జమ చేయువిధంగా ఆర్డరు యిచ్చియున్నారు. దావాలో ప్రతివాదులు సదరు ఆర్డరును అనుసరించి తేది:05-11-2007 నుండి 2-7-2009 వరకు కోర్టు వారి అకౌంటు నందు జమచేసి వున్నారు. తదుపరి ది.20-4-2012వ తేదీన సదరు దావా Dismiss అయినది. కానీ సదరు దావా ఆస్తి అద్దెలు మొత్తం కోర్టువారి అకౌంటు నందు జమ చేయబడి వున్నది. సదరు అద్దె సొమ్మును వాది తీసుకోకుండా A.S.No. 192/2012 ప్రకారం గౌరవనీయులైన విజయవాడ 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టునందు అప్పీలు దావాను వాది అయిన భోగవల్లి శ్రీనివాసరావు గారు file చేసివున్నారు. సదరు దావా పెండింగులో వుండగా వాది అయిన భోగవల్లి శ్రీనివాసరావుగారు ది.3-8-2012వ తేదీన చనిపోయినారు. తదుపరి ఈ పిటీషన్‌లో ని పిటీషనర్లు భోగవల్లి శ్రీనివాసరావు గారి యొక్క వారసులుగా సదరు అప్పీలు దావాలో వాది యొక్క వారసులుగా జాయిన్ అయినారు. తదుపరి సదరు అప్పీలు దావా ది:18-2-2013 వ తేదీన Dismiss అయినది. ఈ దావాలోని పిటీషనర్లు O.S.No. 1200/2009 అను దావాలో వాది అయిన భోగవల్లి శ్రీనివాసరావు గారికి వారసులైనందున సదరు దావాలో శ్రీ కోర్టువారి అకౌంటు నందు జమ అయివున్న ది.5-11-2007 నుండి 2-7-2009 వరకు దావా ఆస్తి అద్దె సొమ్ము Rs.9,25,400/-లను పొందుటకు గాను పిటీషనర్లు అయిన 1.భోగవల్లి ఆశాలత, 2.భోగవల్లి శ్రీకాంత్, 3.భోగవల్లి విష్ణువర్ధన్, 4.సజ్జరి భ్రమరాంబ లు భోగవల్లి శ్రీనివాసరావు గారికి వారసులుగా succession certificate యిప్పించమని కోరుతూ పై నెంబరు గల పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు ఎవరికైనా అభ్యంతరములు వున్న యెడల తెలుపుకొను నిమిత్తం ది.18-8-2023 వ తేదీకి వాయిదా వేసి వున్నారు. కావున ఎవరికైనా ఎట్టి ఆక్షేపణలు, అభ్యంతరములు వున్న యెడల వాయిదా తేదీన ఉదయం గం.10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి వుత్తర్వుల ప్రకారం)

వాయిదా తేదీ:18-08-2023

ఇట్లు
యమ్.వి.వి.ఆర్.సత్యనారాయణ,
కె.హేమలత,
యమ్.రవితేజ,
పిటీషనర్సు తరపు న్యాయవాదులు,
విజయవాడ,
సెల్.నెం.9298556666.

నులిపురుగుల నిర్మూలన ద్వారా పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం నివారణ

● జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : చిన్న పిల్లల్లో నులిపురుగులు నిర్మూలించడం ద్వారా రక్తహీనత , పోషకాహార లోపం నివారించవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ అన్నారు. 2023 ఆగస్టులో నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం కలక్టరేట్ సమావేశ హాలులో వివిధ శాఖల సమన్వయ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 10వ తారీకు నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఒకటి నుంచి రెండు సంవత్సరాల వయసు గల పిల్లలకు అరముక్క ఆల్బెండజోల్ టాబ్లెట్ 400 మి.గ్రా పొడిచేసి నీళ్లలో కలిపి తాగించాలని, రెండు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ పొడిచేసి నీళ్లలో కలిపి తాగించాలని, ఆరు నుంచి 19 సంవత్సరాల వరకు ఒక టాబ్లెట్ చప్పరించి నమిలి మింగి నీళ్లు తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 10వ తారీఖున రానటువంటి పిల్లలకు 17వ తారీఖున మాప్ అప్ డే కార్యక్రమం ద్వారా కవర్ చేయు విధంగా స్కూలు టీచర్స్ చర్యలు తీసుకోవాలన్నారు.కష్ణా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి.గీతా బాయి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలు నాలుగు లక్షల రెండు వేల మంది లక్ష్యముగా అందరికీ టాబ్లెట్స్ ఇస్తామన్నారు. అనంతరం అవగాహన కార్యక్రమ గోడపత్రికను ఆవిష్కరించారు.

మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మిషన్ ఇంద్రధనస్సు 2023 ఆగస్టు కార్యక్రమం పై వివిధ శాఖల సమన్వయ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 0 నుంచి 5 సంవత్సరాలు పిల్లలలో ఎవరైతే వ్యాక్సిన్ వేయించని పిల్లలకు ప్రతి టీకా మోతాదుని తప్పక వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శ్రీ వి జ్యోతి బసు, ఇమ్మునైజేషన్ అధికారిని శర్మిష్ట , జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా, ఐసిడిఎస్ పిడి, జిల్లా ఆర్బిఎస్కె ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రత్నగిరి తదితరులు పాల్గొన్నారు.


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న జెసి, తదితరులు

నులిపురుగులను నివారించండి : అడిషనల్ డిఎంహెచ్ ఓ

ప్రజాశక్తి-పెదపారుపూడి : నులిపురుగులను నివారించాలని అడిషనల్ డిఎంహెచ్ఓ జి. విజయభారతి శనివారం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఈనెల 10వ తేదీన జరగనున్నందున సమావేశం ఎంపీడీవో టీ. సీతామహాలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నులిపురుగులు నివారణ గోడపత్రికలను విడుదల చేశారు. ఈ విషయమై ఎంపీపీ గోగం సురేష్ మాట్లాడుతూ మండలంలోని మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు 37 పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు ఆల్బెండిజం టాబ్లెట్లను అందించాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి. శ్రీనివాస్, పెదపారుపూడి పి హెచ్ సి వైద్యులు డాక్టర్ శారద, యలమర్రు పి హెచ్ సి వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, వెంట్రప్రగడ పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సందీప్, వైద్య సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.


రోడ్డును పరిశీలిస్తున్న సర్పంచ్, తదితరులు

త్వరలో జెడ్‌పి నిధులతో రోడ్డు నిర్మాణం : సర్పంచ్

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలంలోని కపిలేశ్వరపురం తూర్పు హరిజనవాడ రోడ్డు శ్మశానవాటిక, డొంక రోడ్డులను జిల్లా పరిషత్ నిధులతో నిర్మాణం చేస్తామని కపిలేశ్వరపురం గ్రామ సర్పంచ్ బ్యూలా నాగమణి అన్నారు. శనివారం ఆమె మండలంలోని కపిలేశ్వరపురం, ధవలేశ్వరం ఎంపిటీసీలు, వైయస్సార్ పార్టీ నాయకులు ఏనుగ మస్తాన్రావు శివరామకృష్ణ, కళ్యాణ్‌లతో కలసి రోడ్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాబివృవద్ధికి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. రోడ్లు వేసేందుకు సహకరిస్తున్న పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, జడ్పిటిసి ఏనుగ వెంకట రమణకుమారి, జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారికలకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

'నా భూమి నా దేశం'ను ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 9వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నా భూమి నా దేశం కార్యక్రమాన్ని. ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి ఛాంబర్ లో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టవలసిన "నా భూమి-నా దేశం, నేల తల్లికి నమస్కారం- వీరులకు వందనం "అనే ప్రత్యేక కార్యక్రమం పై సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ డి ఆర్ ఓ ఎం వెంకటేశ్వర్లులతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆజాదీకా అమత్ మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, పట్టణ ప్రాంతాల్లో పలు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా దేశ సంక్షేమం కోసం ప్రాణ త్యాగాలు చేసిన స్థానిక మహనీయులను, సాహసవంతులు, వీరులను స్మరించుకోవాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 9వ తేదీన అన్ని గ్రామాలు పట్టణాల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సందేశంతో పాటు దేశం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులు, త్యాగధనులు, వీరులను గుర్తు చేసుకుంటూ అమత సరోవర్లు నీటి వనరుల వద్ద జ్ఞాపక శిలాఫలకాలను ఏర్పాటు చేసుకొని సెల్ఫీలను దిగి నిర్ణీత వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. ఈనెల 10వ తేదీన పంచప్రాణ ప్రతిజ్ఞ రెండవ సెల్ఫీ తీసుకొని అప్లోడ్ చేయాలన్నారు. ఈనెల 11వ తేదీన వసుధకు వందనం పేరుతో 75 మొక్కలను నాటి ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు . ఈనెల 14వ తేదీన వీరులకు వందనం చేపట్టి మరణించిన వీరుల కుటుంబాలను, జీవించి ఉన్న వీరులను సత్కరించి ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. అనంతరం ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు మండలాలు పెద్ద మున్సిపాలిటీలు కార్పొరేషన్లలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం పలు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీలు మండలాలకు చెందిన యువత వారి ప్రాంతాల్లోని మట్టిని కళాశాలలో తీసుకుని ఢిల్లీకి ప్రయాణమై ఈనెల 27 28 తేదీలలో ఢిల్లీకి చేరుకుని అక్కడ కర్తవ్యపద్ లో జరిగే ముగింపు కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో నెహ్రూ యువ కేంద్రం జిల్లా సమన్వయకర్త ఎస్ రాము, జడ్పీ సీఈవో జ్యోతిబసు, డ్వామా డి ఆర్ డి ఎ పి డి లు సూర్యనారాయణ, పిఎస్‌ఆర్ ప్రసాద్, డిపిఓ నాగేశ్వర నాయక్, డి ఈ ఓ తెహరా సుల్తానా, డిటిడబ్ల్యూ ధూర్జటి పని, జిల్లా సైనిక సంక్షేమ అధికారి కళ్యాణి వీణ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రావణి తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పొలాల మునక : ఎంపిటిసి

ప్రజాశక్తి-చల్లపల్లి : డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా ఉండటం, ప్రభుత్వ నిర్లక్ష్యం..డ్రైనేజీ శాఖ అలసత్వం కారణంగానే వర్షాలకు పంటలు నీటిముంపుకు గురయ్యాయని లక్ష్మీపురం ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు విమర్శిం చారు. చల్లపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ కోట విజయ రాధిక అధ్యక్షతన జరిగింది. డ్రైనేజీ శాఖ సమీక్ష సమయంలో టీడీపీ ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ వర్షాకాలం ఎప్పుడో డ్రైనేజీ శాఖకు తెలియదా, మురుగుకాల్వల అభివద్ధిలో అలసత్వం వహించటం తోనే రైతులు నష్టపోయారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో సాగునీటి సంఘాలు సకాలంలో పనులు నిర్వహించేవారనీ, ఈ ప్రభుత్వం సాగునీటి సంఘాలను నిర్వీర్యం చేయ ంటం, డ్రైనేజీశాఖ నిర్లక్ష్యంతో రైతులు నష్టపోవాల్సి వచ్చిందన్నారు. వర్షాలకు ముందే డ్రైనేజీలు అభివద్ధి చేయాలనే విషయం ప్రభుత్వానికీ.. అధికారులకూ తెలియదా అని ప్రశ్నించారు. ముంపుకు నష్టపోయిన రైతులు నేడు ఎకరాకు రూ.15వేలు పెట్టి నారు కొనాల్సి వస్తుందనీ, నాట్లు వేసేందుకు మరింత ఖర్చవుతుందనీ, ఈ నష్టాన్ని ఎవరు భర్తీచేస్తారని ప్రశ్నించారు. కనీసం ఎర్లీ సీడ్ పంపిణీ చేసి రైతులను కొంతమేర ఆదుకోవాలనే ఆలోచన సైతం ప్రభుత్వం చేయటంలేదని మండిపడ్డారు. డ్రైనేజీ శాఖలో బదిలీల కారణంగా ఉన్నతాధికారులు మారటం, కొందరు టెండరుదారులు ముందుకురా కపోవటంతో కొన్నిచోట్ల పనులు చేయటంలో ఆలస్యం జరిగిందనీ, అధిక వర్షాల కారణంగానే ముంపు సమస్య ఏర్పడిందనీ, గుర్రపుడెక్క తొలగింపు పనులు చేపట్టినట్లు డ్రైనేజీశాఖ ఏఈ హరీష్ తెలిపారు. మాజేరు ఎంపీటీసీ తమ్ము లక్ష్మి మాట్లాడుతూ, గుండేరుపై ఉన్న వంతెన రెయిలింగ్ లు ధ్వంసమై ప్రమాదకరంగా మారిందనీ, వంతెన వద్ద ఇంకా గుర్రపుడెక్క తొలగించాల్సి ఉందని తెలిపారు. మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, చల్లపల్లి ఎంపీపీ కోట విజయరాధిక, ఎంపీడీవో సిహెచ్. చినరాట్నాలు, తహసీల్దార్ కె. గోపాలకష్ణ, ఈవోఆర్డీ బూరేపల్లి ఆశోక్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమా వేశంలో పాల్గొన్నారు.

నాసా కాంటెస్ట్ టెస్ట్‌లో శ్రీ చైతన్య విజయభేరి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్టో రూపొందించిన " జీవి" ప్రాజెక్ట్ జాతీయస్థాయిలో రెండవ స్థానం లభించిందని పాఠశాల ప్రిన్సిపాల్ పాదాల రమేష్ బాబు తెలిపారు. శనివారం ఆయన పాఠశాలలో విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు తయారు చేశారని చెప్పారు. ఈ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ మెడల్స్ సర్టిఫికెట్స్ షీల్డ్స్ తో సత్కరించారు వారి విజయం వెనక ఉన్న కషి ఎంతో గర్వించదగ్గర అని ప్రశంసించారు. ఇందుకు విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం మురళీకష్ణ, ఆర్ఐ రాజేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ అశోక్, డిన్ సుధాకర్, సి బ్యాచ్ ఇంచార్జ్ శివాజీ, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్



సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యం : ఎంపిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివద్ధి చేసుకోవాలని ఎంపీపీ తుంగల సుమతి దేవి సూచించారు. శనివారం అవనిగడ్డ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్యం త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. అదేవిధంగా వర్షాకాలం వచ్చినందున గ్రామాలలో ముఖ్యంగా పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉంటుందని దీనిపట్ల ఆయా పంచాయతీల అధికారులు చర్యలు తీసుకొని పారిశుధ్య నిర్వహణకు కషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జనసేన ఎంపిటీసీ సభ్యులు బొప్పన భాను అధికారులను నిలదీశారు. వారికి తోడుగా అధికారపక్ష సభ్యులు కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. అయితే ప్రజాప్రతినిధులు అడుగుతున్న దానికి అధికారులు చెబుతున్న సమాధానాలకు పొంతన లేకుండా పోయింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీ నారాయణ, ఇన్చార్జి ఎంపీడీవో పి శైలజ కుమారి, తాసిల్దార్ ఎల్ వి ఎస్ రామకష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, దిడ్ల కిరణ్, పంచాయతీ సర్పంచులు పాల్గొన్నారు

సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న కొల్లు

ప్రజాశక్తి-చల్లపల్లి : మోపిదేవిలో వేంచేసియున్న శ్రీవల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లు రవీంద్ర శనివారం దర్శించుకున్నారు. ఆయన ఆలయ ఆవరణలో గల నాగ పుట్టలో పాలు పోసి, మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొనగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ మర్యాదలతో సత్కరించారు.

ఓట్ల దరఖాస్తుల్లో నిబంధనల ఉల్లంఘన తగదు : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎన్నికల సంఘం ఉత్తర్వుల ప్రకారం అవనిగడ్డ నియోజకవర్గంలో బూత్ లెవెల్ అధికారులు ఓట్లు తొలగింపులో దరఖాస్తులు తీసుకోవడంలో నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఆరోపిస్తూ టిడిపి నాయకులు శనివారం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారికి వినతిపత్రం అందజేశారు. శనివారం ఆ పార్టీ నాయకులు తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి ఓటర్ల జాబితా సవరణ 2023 వ సంవత్సరం ఇంటింటి సర్వే ఫిర్యాదు సమర్పించడం అయిందని ప్రధాన ఎన్నికల అధికారి వారి రాజకీయ పార్టీలతో సమావేశం సమావేశం మినిట్స్ రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారికి సమర్పించిన నేపథ్యంలో వారి సూచనల మేరకు బి ఎల్ బాలుకు ఆదేశాలు ఇచ్చారన్నారు. అయినప్పటికీ బిఎల్వోలు ఎన్నికల సంఘం ఉత్తర్వులను పాటించడం లేదని తెలిపారు. అందువలన దీనిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నట్లు తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గం లో బూతులు ఏజెంట్లను అనుమతించడం లేదని, ఒకే మండలంలో రెండు చోట్ల ఓట్లు ఉంటే ఒకచోట బిఎల్వోలు తీసివేయడం నూతనంగా ఓట్లు ఉంటే ఓట్లు చేర్చుకోవాల్సి వస్తే బిఎల్వోలు వెంటనే ఆ ఇంటి దగ్గర చేర్పించుకోవడం లేదన్నారు అందువల్ల దీనిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, యా సం చిట్టిబాబు, ఘంటసాల రాజమోహన్రావు, లుక్కా పిచ్చయ్య, ఎలవర్తి చిన్న, గుగ్గిలం శ్యాం ప్రసాద్, షేక్ బాబావాలి పాల్గొన్నారు.

హెయిర్ కేర్ పట్ల డైసన్ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ డైసన్ సంస్థ సరికొత్త హెయిర్ కేర్ బ్రాండ్‌గా అవతరించిందని, హెయిర్ కేర్ ఉత్పత్తులను అందిస్తుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అంకిత్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. తాము ఆవిష్కరించిన బ్రాండ్ ఉత్పత్తుల ద్వారా శిరోజాల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన ప్రాముఖ్యతను గురించి అవగాహణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రచారాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో తమ సంస్థ బ్రాండ్ అంబాసిడర్‌గా దీపికాను నియమించినట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన హెయిర్ స్టైలింగ్ కోసం ఆధునిక సాంకేతికతను అందించడంలో డైసన్ సంస్థ విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు.

యువతలో రక్తపోటు నివారణపై అవగాహన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : 18 ఏళ్ల వయసు నుండి ఇంట్లోనే రక్తపోటు పరీక్షలు చేసుకోవడంపై అవగాహణ పెంచేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గ్లెన్మార్క్ ఫార్మాస్యూటికల్స్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ మాలిక్ తెలిపారు. నగరంలోని గ్లెన్మార్క్ సంస్థ కార్యాలయంలో శనివారం అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక రక్తపోటు వలన కలిగే అనారోగ్యాలను తగ్గించడానికి ముందస్తు చికిత్సలపై దృష్టి సారించినట్లు తెలిపారు. గోయింగ్ ఫర్ జీరో అంటే జీరో గుండెపోటు, జీరో బ్రెయిన్ స్ట్రోకుల లక్ష్యం సాధించే దిశగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

రెల్లిల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి


నూతనంగా ఎన్నికైన రెల్లి కులాల సంక్షేమ సంఘం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రెల్లి కులస్తుల సంక్షేమానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని రెల్లి కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తుపాకుల రమణమ్మ కోరారు. విజయవాడ వన్‌టౌన్‌లోని రెల్లి కులాల సంక్షేమ సంఘం కార్యాలయంలో శనివారం రెల్లి కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలాపు వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా నూతనకమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. సంఘం ఎన్టీఆర్‌జిల్లా అధ్యక్షులుగా యర్రంశెట్టి విశ్వేశ్వరరావు, కార్యదర్శిగా అల్లం సింహాచలం, గౌరవ అధ్యక్షురాలుగా రెల్లి కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తుపాకుల రమణమ్మ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రమణమ్మ మాట్లాడుతూ నూతన కమిటీని అభినందించారు. రానున్న రోజుల్లో ఏ రాజకీయ పార్టీ అయినా మా రెల్లి కులస్తుల అభివద్ధికి కషి చేయాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు రెల్లి కులస్తులకు సముచిత పదవులు ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు యర్రం శెట్టి విశ్వేశ్వరరావు, కార్యదర్శి అల్లం సింహాచలం, నాయకులు పాల్గొన్నారు.

నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభం


భవనాన్ని ప్రారంభిస్తున్న క్రాంతి రానా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలో న్యూ ఎన్ ఎస్పిక్వాటర్స్ బిల్డింగ్ నందు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ప్రభుత్వ విప్, శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను, విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ క్రాంతి రానా టాటా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిపి వి.అనిత, ట్రాఫిక్ డిసిపి ప్రసాద్, నందిగామ ఎసిపి జనార్ధన్ నాయుడు, జగ్గయ్యపేట సిఐ జానకిరాం, జగ్గయ్యపేట పట్టణ ఎస్ఐ రామారావు, చిల్లకల్లు ఎస్సై కష్ణ బాబు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసరావు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏ ఎస్ఐ శంకర్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్రరావు, వార్డు కౌన్సిలర్లు, ప్రముఖులు పాల్గొన్నారు.

అంతా ఉల్టా...

వీక్షణం



విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్వహణ తీరు తీవ్రమైన విమర్శలకు తావిస్తుంది. ఒకటి, రెండు రోజులు కాదు... ఏకంగా మూడు రోజుల పాటు కౌన్సిల్ సమావేశాలు జరిగిన ఆనాటి మేయర్‌గా టి.వెంకటేశ్వరరావు ఉన్న కమ్యూనిస్టుల పాలన అని... ఈ నాటికీ పార్టీలకతీతంగా సర్వసాధారణంగా చెప్పుకునే మాట. అంతేగాక అజెండా అంశాలపై సమగ్రమైన చర్చ కానీ, విపక్షాలకు చర్చకు అవకాశం కల్పించడం, విఎంసి ఆస్తుల రక్షణ, పన్నుల భారాలు మోపకుండా సుపరిపాలన అందించడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోట్లాడి విఎంసికి నిధులు మంజూరు చేయించే దగ్గర నుంచి ప్రతి అంశంలో నేటికీ వారి ముద్ర ఉంటూనే ఉంది. కానీ వీటన్నింటినీ భిన్నమైన వాతావరణంలో ప్రస్తుతం కౌన్సిల్ నడుస్తుందని చెప్పక తప్పదు. గత నెల 31 (సోమవారం)న జరిగిన కౌన్సిల్‌ను లోతుగా పరిశీలిస్తే అంతా ఉల్టానే అని చెప్పక తప్పదు. అజెండా రూపకల్పన దగ్గర నుంచి దాని మీద జరిగే చర్చ కానీ, సభ్యుల తీరు, విపక్షాల పట్ల అధికారపక్షం వైఖరి అన్ని అంశాల్లో చాలా తేడా ఉందని కౌన్సిల్‌పై అనుభవం కల్గిన అధికారపక్షంలోని ఒకరిద్దరు కార్పొరేటర్లే స్వయంగా వ్యక్తం చేస్తుండటం గమనార్హం. ఏకవాక్య తీర్మానంతో నిమిషాల వ్యవధిలోనే అజెండాను చాపచుట్టేసినట్లు ముగించేస్తూ... అంతా మమ అనిపిస్తున్నారు. అది వందల కోట్లు విఎంసికి నష్టం కల్గించే అంశంమైనా, లేదా పారిశుధ్య కార్మికుల సమస్య అయినా, విఎంసికి రావాల్సిన వందల కోట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద నుంచి తీసుకురావాల్సిన అంశం అయినా ఏ ఒక్కటీ ఆరోగ్యకరమైన వాతావరణంలో లోతుగా చర్చకు పెట్టడం, సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం, దానిని మినిట్స్ రూపంలో ప్రభుత్వానికి పంపించడం, ఆ తదుపరి ప్రభుత్వం నుంచి ఫీడ్‌బ్యాక్ సమాచారం ఆధారంగా దాని కార్యాచరణకు పూనుకోవడం అనేది మచ్చుకైనా కనిపించడం లేదని రాజకీయాలకతీతంగా సభ్యుల నుంచి వ్యక్తం అవుతున్న మాటగా చెప్పవచ్చు. ఆందోళన, ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఎంతో ముఖ్యమైన అజెండాలోకి ఏయే అంశాలు వస్తున్నాయో అనే విషయం ప్రథమ పౌరురాలైన మేయర్‌కు కానీ, నియోజకవర్గస్థాయి అధికారపార్టీ ఎమ్మెల్యేలకు కానీ, కార్పొరేటర్లకు సైతం తెలియని ఒక రకమైన గందరగోళం

అప్రజాస్వామిక పద్ధతిలో కౌన్సిల్ నిర్వహణ

పరిస్థితి నెలకొన్నది. పిపిపి విధానంలోకి తీసుకురావాలని ఆటోనగర్ సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్‌టిపి)ను అంశం ఆఫీసు నుంచి వచ్చిన ప్రతిపాదనపై ... దాని లాభనష్టాలపై సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు నిలదీసిన సందర్భంలో... అధ్యక్ష స్థానంలో ఉన్న మేయర్ ఒకింత ఆశ్చర్యంగా "ఆటోనగర్ ఎస్‌టిపిని పిపిపి విధానంలోకా" అంటూనే ఆఫీసు సైడ్ నుంచి వచ్చింది కాబట్టి... విపక్షాల నుంచి వ్యతిరేకత ఎదురయినా ఎటువంటి చర్చ లేకుండానే పిపిపి పద్ధతిలో దానిని ఆమోదించేశారు. ప్రయివేటు వాళ్లకు కట్టబెట్టే పిపిపి విధానంలోనే సింగ్‌నగర్‌లోని డిస్నీల్యాండ్‌లో ఆధునిక పద్ధతిలో భారీ స్థాయి వర్క్ నడిచేలా కబేళాను ఏర్పాటు చేయాలని, అదే విధంగా ఇప్పటికే నడుస్తున్న విద్యాధరపురం కబేళాను ఆధునీకరించి, పిపిపి పద్ధతిలో ప్రయివేటు వారికి ఇవ్వాలని పెట్టిన ప్రతిపాదన కౌన్సిల్‌లోకి వచ్చేంత వరకు సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యేకు కానీ, పలువురు కార్పొరేటర్లకు కూడా తెలియకపోవడం గమనార్హం. కౌన్సిల్ సమావేశం జరుగుతున్న సమయంలో తీరిగ్గా... డిస్నీల్యాండ్‌లో కబేళా పెట్టడానికి వీలు లేదని, ఇప్పటికే అక్కడి ఎక్సెల్‌ప్లాంట్‌లో డంపింగ్‌యార్డు వల్ల పొగ, దుమ్ముధూళి వల్ల ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ కబేళాను కూడా పెట్టినట్లయితే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తోందనే రీతిలో ఎమ్మెల్యే విష్ణు అడ్డం తిరిగి, దానిని తాత్కాలికంగా నిలుపుదల చేయించాడు. అదే ఈ అంశం ఉన్నట్లు ముందుగానే ఎమ్మెల్యేకు తెలిసినట్లయితే... అసలు అజెండాలోకే వచ్చేది కాదని అధికార పక్షం సభ్యులే బాహాటంగా వ్యక్తం చేస్తుండటం గమనార్హం. మునిసిపల్ స్కూల్స్‌లో పని చేస్తున్న ఆయాలు, స్వీపర్స్‌కు మూడు మాసాల నుంచి వేతనాలు చాలీ చాలనీ వేతనాలు కూడా రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వేతనాలిచ్చి వారిని ఆదుకోవాలని సిపిఎం, టిడిపి సభ్యులు పట్టుపట్టినా వారి మాటలను ఖాతారు చేయకుండా, విఎంసికి అసలు సంబంధం లేని, ఆర్అండ్‌బి వేయాల్సిన పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ఎర్రకట్ట రోడ్డు రివిటింగ్ మాదిరిగా రోడ్డు నిర్మాణానికి విఎంసి నిధుల నుంచి రూ.కోటి మంజూరు చేస్తూ అధికార వైసిపి తీర్మానించింది. అలాగే కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులతోపాటు ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయడం కానీ, లేదా వేతనాలు పెంచడం, ఆదివారం పూర్తి స్థాయి సెలవులు మంజూరు తదితర అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని, ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ పెట్టిన ఒకటి, రెండు ప్రతిపాదనలను అవి మన పరిధిలోవి కాదని కొట్టేస్తే అధికారపక్షం, చెత్త పన్ను, ఆస్తి పన్ను, నీటిచార్జీలు, ఇతర పలు రూపాల్లో భారాలు మోపే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే ఆదేశాలను మాత్రం నిమిషాల వ్యవధిలో తూచా తప్పకుండా అమలు చేస్తూ ధ్వంద్వ వైఖరికి నిదర్శనమంటూ సిపిఎం ఫ్లోర్‌లీడర్ సభావేదిక సాక్షిగానే నిలదీయడం గమనార్హం. కౌన్సిల్ అప్రజాస్వామిక అంశాలు ఎక్కడ బయటకు వస్తాయోమోననే ఆలోచనతో గత రెండున్నర సంవత్సరాల నుంచి ఎలక్ట్రానిక్ మీడియాను సైతం కౌన్సిల్ హాలులోకి రానీయకుండా అడ్డుపడుతున్న విషయంలో పలు విమర్శలు ఎదుర్కొంటున్నా... అధికార వైసిపిలో ఏమాత్రం మార్పు లేకపోవడం కౌన్సిల్ పట్ల వారి వ్యవహార శైలి బహటంగానే తెలుస్తుందని చెప్పక తప్పదు.

- రాజు

విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలి


సైన్స్ ల్యాబ్ ప్రారంభించి ప్రయోగాలను చూస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థుల ఉజ్వల భవిషత్ కు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంతో దోహదపడుతుందని, విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకుని జిల్లా గర్వించేలా జాతీయ, అంతార్జతీయ శాస్త్ర వేత్తలుగా ఎదిగి నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ డిల్లీరావు విద్యార్థులకు సూచించారు. నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మారెడ్డి సీతారావమ్మ సైన్స్ ల్యాబ్‌ను శనివారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ప్రారంభించారు. అలాగే 1994-95 బ్యాచ్ విద్యార్థులు నిర్మించిన సైకిల్ షెడ్ ను డీఈవో సీవీ రేణుక ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మట్లాడుతూ జిల్లాలో 187 ఉన్నత పాఠశాలలు ఉన్నాయని వాటిలో దాదాపు 100 పాఠశాలలో సైన్స్ ప్రయోగశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నున్న పాఠశాలలో అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. విశ్రాంత ఐఎఎస్ అధికారి, పాఠశాల పూర్వ విద్యార్థి మున్నంగి వెంకట సీతా రామిరెడ్డి మాట్లాడుతూ 10వ తరగతిలో ప్రథమ ద్వితీయ తతీయ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రథమ బహు మతి కింద 10,116 రూపాయలు, ద్వితీయ బహుమతి కింద 7,116 రూపాయలు తతీయ బహుమతి కింద 5,116 రూపాయలు ప్రోత్సహక బహుమతులుగా అందజేయనున్నట్లు ఆయన ప్రకటిం చారు. అనంతరం పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థుల తో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిఇవో సివి రేణుక, డివైఇఒ కె విఎస్ కుమార్, ఎంఇఒ ఎ.వెంకట రత్న, గ్రామసర్పచ్ కె.సరళ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా టేబుల్ టెన్నిస్ పోటీలు


ఆడుతున్న క్రీడాకారుడు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు రెండవ రోజు నగరంలోని చెన్నుపాటి రామ కోటయ్య ఇండోర్ స్టేడియంలో వుత్సహ భరితంగా జరుగు తున్నాయి. రాష్ట్రం నుండి వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న క్రీడాకారులు నువ్వా నేనా అన్నట్లు పోటీలలో పాల్గొంటున్నారు. పోటీల ముగింపు కార్యక్రమం ఆదివారం సాయంత్రం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు ముగింపు సభలో భాహుమతులు ఇవ్వనున్నారని తెలిపారు.

విఎంసి మాజీ పిఆర్ఒ మారుతీశర్మ మృతి



ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ మాజీ పి.ఆర్.ఒ జివి మారుతీశర్మ (63) లంగ్ క్యాన్సర్ తో సత్యనారాయణ పురంలోని ఆయన నివాసంలో శనివారం సాయంత్రం మృతి చెందారు. ఈయన మృతి పట్ల విఎంసిలోని పలువురు ఉద్యోగులు తీవ్ర సంతాపం తెలిపారు. విఎంసిలో జూనియర్ అసిస్టెంట్ స్థాయిలో విధులు నిర్వహించిన మారుతీశర్మ పిఆర్ఒగా తన సేవలను అందించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు.


స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై చర్చిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

స్టేడియాన్ని సిద్ధం చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహిం చేందుకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంను సుందరంగా తీర్చిదిద్దేం దుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న 76వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు శనివారం స్టేడియంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన 76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని రాష్ట్ర పండుగగా ఇంధిరాగాంధీ స్టేడియంలో నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అత్యవసర మందులతో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ శాఖాధికారులు జనరేటర్లను ఏర్పాటు చేసి అంతరాయం లేకుండా చూడాలన్నారు. పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, ఆర్అండ్‌బి, ట్రాన్స్‌కో, ఫైర్, ఏపిఎస్ఆర్‌టిసి, మెడికల్ అండ్ హెల్త్, సివిల్ సంప్లయి, ఐ అండ్ పిఆర్, తదితర శాఖల అధికారులు భాగస్వామ్యులు కావాలన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.